Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 60 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 27-2-2025 పేజీలు : 12 వెల : 2/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375



# శివనామ స్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు

హైదరాబాద్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి శోభ కనిపిస్తోంది శివనామ స్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు శైవక్షేత్రాలు శివరాత్రి శోభను సంతరించుకున్నాయి. . ఆలయాలన్నీ శివ నామస్మరణతో మార్మోగుతున్నాయి. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్దఎత్తున శివాలయాలకు పోటెత్తారు. శివయ్యకు ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం ఆలయానికి భక్తులు పోటెత్తారు ఆలయ క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. శ్రీశైలం ఆలయం శివభక్తులతో నిండిపోయింది.. శ్రీశైలంలో స్వామివారి దర్శనానికి సుమారు ఆరుగంటలు సమయం పడుతోంది. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొంటున్నారు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాలను పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పది లక్షల మంది భక్తులు బ్రహ్మోత్సవాలకు వస్తారన్న అంచనా వేస్తున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామ స్మరణలతో ఆలయాలు మారుగోగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు

మిగతా 2లో



# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా %యాదీజ% టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన రేవంత్ రెడ్డి పలు విషయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా టన్నెల్ సహాయక చర్యల గురించి ప్రధాని మోదీకి సీఎం వివరించారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల జాబితాను ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి అందజేశారు.. ప్రధానంగా 5 అంశాలపై వినతులు సమర్పించారు సీఎం రేవంత్%ా% మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవం, ట్రిపుల్ ఆర్‌తో పాటు ఫ్యూచర్ సిటీకి సాయం చేయాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేస్ %-% 2 కోసం రూ. 22 వేల కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.. రీజనల్ రింగ్ రోడ్డులో దక్షిణ భాగాన్ని కూడా మంజూరు చేయాలని కోరారు.. డ్రై పోర్ట్ నుంచి బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు సమాంతరంగా గ్రీన్ఫీల్డ్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. మూసీ పునరజ్జీవన ప్రాజెక్టు కోసం నిధులు ఇవ్వాలన్నారు. గుజరాత్ సబర్మతి ప్రాజెక్టు మాదిరిగా మూసి ప్రాజెక్టు ఉంటుందని.. గోదావరి నదిని మూసితో అనుసంధానించి స్వచ్ఛమైన జలాలను అందించాలని కోరారు. 27 కొత్త మురుగునీటి శుద్ధి కేంద్రాలు మంజూరు చేయాలన్నారు. వరద నివారణకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, కరకట్టల బలోపేతం చేయాలని.. దీనికోసం నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ సూచనలు చేశారు. 2017 నుంచి 2022 వరకు పెండింగ్ అంశాలపై.. దృష్టిపెట్టాలని సీఎం రేవంత్‌కి ప్రధాని మోదీ సూచించారు. ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణపథకం.. తెలంగాణలో అమలు కావడం లేదని.. 2025 మార్చి 31 నాటికి సర్వే పూర్తి చేసి.. అర్హులను గుర్తించాలని సీఎం రేవంత్‌కి సూచించారు. శంషాబాద్ ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి రూ. 150 కోట్లు చెల్లించాలన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో.. 3మొబైల్ కనెక్టివిటీప్రాజెక్టులు పెండింగ్‌లోఉన్నాయని తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌కి విద్యుత్, వాటర్ సప్లై కోసం.. రూ. 1365.95 కోట్లు చెల్లించాలని సూచించారు. తెలంగాణలో రెండు రైల్వే ప్రాజెక్ట్‌ల కోసం.. అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మూడు నీటి పారుదల ప్రాజెక్ట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను సవరించి పంపాలని మోదీ సూచించారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పెండింగ్ ప్రాజెక్ట్‌లపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తేవడానికి ఉద్దేశించిన మెట్రో రైల్ ఫేజ్-కు అనుమతించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్- కింద రూ. 24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన 5 కారిడార్లను ప్రతిపాదించామని వివరించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి ముఖ్యమంత్రి గారు నరేంద్ర మోదీ గారిని వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూ సేకరణ పూర్తయినందున దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి గారిని కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి గారికి తెలిపారు. ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా

మిగతా 2లో

# మూడు ఎంఎల్‌సి స్థానాలకు నేడు పోలింగ్

హైదరాబాద్: రాష్ట్రంలో ఒక గ్రాడ్యుయేట్,రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం(ఫిబ్రవరి 27) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి బరిలో 57 మంది అభ్యర్థులు ఉండగా, ఈ ఎన్నిక కోసం 499 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ -కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 15 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, 274 పోలింగ్ కేంద్రాలు, వరంగల్ -ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గంలో 3,55,159 మంది ఓటర్లు ఉండగా, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 27,088 మంది ఓటర్లు, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 25,759 మంది ఓట ర్లు ఉన్నారు. పోలింగ్ స్టేషన్‌ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పా టు చేశారు. మార్చి 3వ తేదీన



## మహా కుంభమేళాలో అంతిమ 'స్నానం'




2

## భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర



2

# ప్రాణాలు పదిలమేనా?



నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, దోమలపెంట వద్ద శ్రీశైలం ప్రాజెక్టు జలాలపై ఆధారపడి నిర్మిస్తున్న శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌లో ప్రమాదం జరిగి ఐదు రోజులు కావస్తున్నా అనుకూల ఫలితాలు రాకపోవడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. గత ఐదు రోజులుగా సమీక్షలు నిర్వహిస్తూ దేశంలో ఇప్పటివరకు జరిగిన ఇలాంటి సంఘటనల్లో ప్రాణాలను కాపాడిన బృందాలను రప్పించి సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షిస్తామన్న ఆశలు పదిలంగా ఉన్నా గురువారానికి సొరంగంలో చిక్కుకుని ఆరు రోజులు గడవడం సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలు పదిలమేనా..? అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. సొరంగం బయట రక్షణ బృందాలు వందల సంఖ్యలో చేరుకు న్నా సొరంగంలో చిక్కుకున్న 8 మంది వరకు చేరుకోకపోవడమే అనేక ప్రశ్నలకు తావిస్తోంది. సొరంగాల నిర్మాణ రంగంలో ప్రపంచంలోనే భారతదేశం కూడా భారీ సొరంగ నిర్మాణాలు చేపడుతూ అధునాతన టెక్నాలజీని వినియోగించుకోవడమే కాకుండా ప్రపంచ నాణ్యత ప్రమాణాలతో కూడిన యంత్రాలను సమకూర్చుకున్న సమయంలో కూడా ఎస్ఎల్‌బిసిలో చిక్కుకున్న వారిని రక్షించడంలో జరుగుతున్న ఆలస్యంపైనే సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు ఆలస్యం అవుతుండడంతో

మిగతా 2లో

# శివనామ స్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు

శివరాత్రి శోభను సంతరించుకున్నాయి. ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివనామ స్మరణలతో ఆలయాలు మారుగోగుతున్నాయి. శివోహం అంటూ గరల కంఠుడిని స్మరించుకుంటున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచి ఆలయాల వద్ద త్రినేత్రుడిని దర్శించుకోవడానికి పెద్దసంఖ్యలో భక్తులు బారులుతీరారు. ఆలయ ఆవరణలో దీపారాదన చేస్తున్నారు. ఆదియోగికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అభిశేక ప్రియుడైన ముక్కంటికి బిల్వపత్రాలు సమర్పించుకుంటున్నారు. ఇక రాష్ట్రంలో ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయం, ఏడుపాయల వనదుర్గాభవానిమాత ఆలయం, మేడ్చల్ జిల్లాలోని కీసరగుట్ట, జోగులాంబ గద్వాల జిల్లాలోని జోగులాంబ ఆలయం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి, కోటగుళ్లు, ములుగు జిల్లాలోని రామప్ప, మహబూబాబాద్ జిల్లాలోని కురవి వీరభద్రస్వామి, హనుమకొండలోని వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం, మెట్టుగుట్ట రామలింగేశ్వరస్వామి, జనగామ జిల్లాలోని పాలకుర్తి సోమేశ్వరస్వామి, వరంగల్‌లోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి, కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరాలయం, హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, వనస్థలిపురం, ఓల్డ్‌సిటీలో శివాలయాల్లో భక్తులు బారులుతీరారు.

నల్లగొండ జిల్లా మేళ్లచెర్వులోని స్వయంభూ శంభులింగేశ్వరాలయం, నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులోని పార్వతీ జడల రామలింగేశ్వరాలయం, దామచర్ల మండలంలోని వాడపల్లి శైవాలయం, నల్లగొండలోని పానగల్లు చాయా సోమేశ్వరాలయంలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు.(వేములవాడ రాజన్న క్షేత్రానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో స్వామివారి దర్శనానికి 8 గంటల సమయం పడుతున్నది. గర్భాలయంలో జరిగే అభిషేక పూజలను అధికారులు రద్దు చేశారు. శని, ఆదివారాల్లో భక్తులందరికీ లఘు దర్శనం కల్పించనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి భక్తులు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరిలో భక్తులు స్నానాలు ఆచరిస్తున్నారు.మహాశివరాత్రి సందర్భంగా పరమ శివుని పూజించి, ఆశీస్సులు పొందేందుకు లక్షలాది మంది భక్తులు 'ఓమ్ నమః శివాయ', 'హర హర మహాదేవ' నినాదాల నడుమ బుధవారం దేశవ్యాప్తంగా ఆలయాలను సందర్శించారు. ఉత్తర ప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వేడుకలకు సారథ్యం వహించారు. ఆయన వేద మంత్రాల మధ్య గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో 'రుద్రాభిషేకం' నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు దేశవ్యాప్తంగా



ప్రయాగ్‌రాజ్, వారణాసి, ఇతర నగరాల్లోని ఆలయాలకు చేరుకున్నారని, 'ఆ మత విశ్వాసం భారత సమైక్యతకు ప్రతీక' అని పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజుల మహా కుంభమేళా ముగింపునకు వస్తుండగా త్రివేణి సంగమం వద్ద కోటి మందికిపైగా భక్తులు పుణ్య స్నానం ఆచరించారు. వారణాసిలో బుధవారం వేకువ జామున నాగ సాధువులు, అఖాడాలు ఊరేగింపుగా కాశీ విశ్వనాథుని ఆలయానికి చేరుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని దీపాలు, పూలతో అలంకరించారు. సాధువులు త్రిశూలాలు, గదలు, కత్తులు చేతబూని 'జలాభిషేకం' నిర్వహించగా 'హర హర మహాదేవ' నినాదాలు ప్రతిధ్వనించాయి.

భక్తుల సౌకర్యార్థం బారికేడ్లు, నీటి సదుపాయాలతో సహా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కాశీ విశ్వనాథ్ ధామ్ సిఇఒ విశ్వ భూషణ్ మిశ్రా తెలియజేశారు. ఆలయంలో అధిక సంఖ్యలో సందర్శకుల రాత్రి నుంచే దైవ దర్శనం చేసుకోసాగారు. యుపి రాజధాని లక్నోలో కూడా అటువంటి దృశ్యాలే కనిపించాయి. శివలింగానికి క్షీరాభిషేకం, జలాభిషేకం చేయడానికి జనం శివాలయాల వెలుపల బారులు తీరారు. అయోధ్యలో మహాశివరాత్రి సందర్భంగా భారీ ఎత్తున భక్తులు వచ్చారు, నగరవ్యాప్తంగా గల ఆలయాల్లో ప్రార్థనలు జరపడానికి వేలాది మంది సమీకృతమయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నగరాన్ని రమణీయంగా అలంకరించారు. సుమారు 15 లక్షల మంది భక్తులు మంగళవారానికే అయోధ్య చేరుకున్నారని, బుధవారం కూడా రద్దీ కొనసాగిందని అధికారులు తెలిపారు. 46 ఏళ్ల తరువాత తిరిగి తెరచిన సంభాల్‌లోని కార్తికేయ మహాదేవ్ ఆలయంలో కూడా ప్రార్థనలు జరిగాయి. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతూనే ఉంటుందని ఆమె ఆకాంక్షించారు.

దేశ రాజధానిలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విద్యా శాఖ మంత్రి ఆశిష్ సూద్ ఆలయాలను సందర్శించి, ప్రార్థనలు నిర్వహించారు. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, బీహార్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక వంటి రాష్ట్రాల్లో కూడా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇది ఇలా ఉండగా, ఛత్తీస్‌గఢ్ సుర్గుజా జిల్లాలో ఒక ఎస్‌యువి ఒక ట్రక్కును ఢీకొన్నప్పుడు ఎస్‌యువిలోని ఐదుగురు శివ భక్తులు మరణించగా, మరి ఐదుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మైనర్లు కూడా ఉన్నారు. ప్రమాదం అనంతరం డ్రైవర్ ట్రక్కును వదలి పారిపోగా స్థానికులు ట్రక్కుకు నిప్పంటించారు. ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో మహాశివరాత్రి సందర్భంగా పతాకాలు, ఒకలౌడ్ స్పీకర్ ఏర్పాటు చేయడంపై రెండు వర్గాల మధ్య సంఘర్షణ జరిగినప్పుడు పలువురు గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు.

# మూడు ఎంఎల్‌సి స్థానాలకు నేడు పోలింగ్

ఓట్ల లెక్కింపు చేపడతారు. ఎంఎల్‌సి ఎన్నికలో ప్రాధాన్య పద్ధతిలో ఓటు వేయాల్సి ఉంటుంది. ఓటర్లు అభ్యర్థులకు ప్రాధాన్య ఓటు ద్వారా తమ మద్దతు తెలియజేయవచ్చు. పోటీ చే స్తున్న వారిలో కేవలం ఒక్కరికి లేదా ఒకరి కంటే ఎ క్కువ మందికి లేదా పోటీలో ఉన్న వారందరికీ ఓటు వేయవచ్చు. అయితే అందరికీ ఒకేలా కాకుండా.. ప్రాధాన్య క్ర మంలో అంకెల రూపంలోనే ఓటు వేయాలి. ఈ బ్యా లెట్ పత్రంపై నోటా గుర్తు కాలమ్ ఉండదు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు లేదా భారత ఎన్నికల సంఘం ధ్రువీకరించిన ఇతర పత్రాలను చూపడం ద్వారా ఓటు వేయొచ్చు.

ఓట్లు ఇలా వేయాలి

-ప్రాధాన్యాలను 1, 2, 3.. ఇలా అంకెలలో మాత్రమే వేయాలి

%ఒక అభ్యర్థికి ఒక ప్రాధాన్యమే ఇవ్వాలి %బ్యాలెట్‌లో ఉన్నవారిలో ఒక్కరికి మాత్రమే తొలి ప్రాధాన్యం(1) ఇవ్వాలి బ్యాలెట్‌లో ఉన్న వారికి ఒకరి కంటే ఎక్కువ మందికి కూడా ప్రాధాన్య ఓటు వేయవచ్చు %-%బ్యాలెట్‌లో ఉన్నవారందరికీ ప్రాధాన్యమిస్తూ వారి పేర్ల పక్కన సంఖ్య రూపంలో ఓటు వేయవచ్చు అభ్యర్థి పేరు, ఫొటో పక్కన గడి లోపలనే లేదా బార్డర్‌లు దాటకుండా సంఖ్య వేయాలి %-1, 2, 3౯% లేదా రోమన్ అంకెలలోనూ ఓటు ప్రాధాన్యం తెలియజేయవచ్చు %-%పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్ను/స్కెచ్ ద్వారానే అంకెలు వేయాలి.

ఇలా వేస్తే చెల్లవు

-బ్యాలెట్ పత్రంపై వేలిముద్ర, సంతకం, పేర్లు, ఇతర రాతలు -రైట్ గుర్తు, తప్పు గుర్తు వంటి గుర్తులు వేయడం -మొదటి ప్రాధాన్యం ఇవ్వకుండా, 2, 3 ప్రాధాన్యాలు ఇవ్వడం. మధ్యలో అంకెలు వదలడం.

-ప్రాధాన్యాలను అక్షరాల్లో రాయడం, కొన్నింటిని అంకెలలో, మరికొన్నింటిని అక్షరాల్లో రాయడం -ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ప్రాధాన్యాలు ఇవ్వడం

-సొంత పెన్ను పెన్సిల్‌తో అంకెలు వేయడం.

# మహా కుంభమేళాలో అంతిమ 'స్నానం'



మహాకుంభ్ నగర్ : 'హర హర మహాదేవ' నినాదాల మధ్య లక్షలాది మంది భక్తులు బుధవారం మహా శివరాత్రి సందర్భంగా త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించారు. 45 రోజులుగా సాగుతున్న మహా కుంభమేళా బుధవారంతో పరిసమాప్తం అయింది. 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే మెగా మత ఉత్సవం మహా కుంభమేళా జనవరి 13న (పుష్య పౌర్ణమి) మొదలు కాగా నాగ సాధువుల మహా ఊరేగింపులు, మూడు అమృత్ స్నాన్‌లు చోటు చేసుకున్నాయి. అధికార గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాను 65 కోట్ల మందికి పైగా భక్తులు సందర్శించారు.ప్రభుత్వ డేటా ప్రకారం, బుధవారం తెల్లవారు జామున 2 గంటల కల్లా 11.66 లక్షల మందికి పైగా భక్తులు మహా కుంభమేళా చివరి రోజు మహాశివరాత్రి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించారు. ఆ సంఖ్య ఆ తరువాత రెండు గంటల్లో 25.64 లక్షలకు, ఉదయం 6 గంటలకు 41.11 లక్షలకు పెరిగింది. ఉదయం పది గంటలకల్లా 81.09 లక్షల మంది భక్తులు త్రివేణి సంగమంలో ఆఖరి స్నానం ఆచరించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్ నుంచి తెల్లవారు జామున 4 గంటలకు కుంభ మేళాల్లో ఏర్పాట్లను సీనియర్ ప్రభుత్వ అధికారులతో కలసి సమీక్షించనారంభించారు.'మహా కుంభమేళా 2025లో పరమ శివుని అర్చనకు అంకితమైన మహా శివరాత్రి సందర్భంగా బుధవారం త్రివేణి సంగమంలో పుణ్య స్నానం కోసం విచ్చేసిన గౌరవనీయ సాధువులు, కల్పవాసీలు, భక్తులు అందరికీ హృదయపూర్వక అభినందనలు' అని సిఎం 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. కుంభమేళాలో ఒక హెలికాప్టర్‌లో నుంచి భక్తులపై పూల రేకలు వెదజల్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 20 క్వింటాళ్ల పూల రేకలను ఐదు దఫాలుగా భక్తులపై వెదజల్లారు. ఇది ఇలా ఉండగా, మహా కుంభమేళాలో చివరి శుభప్రద 'స్నానం' అవుతున్నందున అధిక సంఖ్యలో భక్తులు అర్ధరాత్రికి ముందు నుంచే త్రివేణి సంగమంల నదీ తీరాలలో సమీకృతం సాగారు.కొందరు మకాం వేసి, 'బ్రాహ్మీ ముహూర్తం'లో స్నానం చేయడానికి ఓపికగా వేచి ఉండగా, అనేక మంది తగిన సమయానికి ముందే స్నానం ప్రక్రియలు నిర్వహించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా పేర్కొంటున్న మహా కుంభమేళా చివరి రోజు దేశం నాలుగు దిక్కుల నుంచి భక్తులు చేరుకున్నారు. రాజ్‌కోటకు చెందిన బిబిఎ విద్యార్థి రాజ్‌వీర్ సింగ్ ఝాలా (20) త్రివేణి సంగమంలోనే స్నానం ఆచరించాడు. గుజరాత్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఒక బస్సులో చేరుకున్న అతని తల్లి, ఇతర కుటుంబ సభ్యులు కూడా పుణ్య స్నానం చేశారు. 'పరమ శివుడు అంటే నాకు 'శూన్యత'. ఆయన ముందు ఎందుకూ కొరగారు అని ప్రతి ఒక్కరూ భావించాలి. అంతేకాదు, ఎవరికైనా అంతరంగాన మంచితనం ఉండాలి.అంతరంగంలో చెడు ఉన్నట్లయితే, పవిత్ర త్రివేణి సంగమంలో స్నానం చేసినా ఏ పాపమూ ప్రక్షాళన కాదు' అని ఝాలా తన స్నానం అనంతరం 'పిటిఐ'తో అన్నాడు. ఒకవైపు భక్తులు త్రివేణి సంగమం సమీపంలో లేదా వివిధ ఘాట్ల వద్దకు చేరుకుని పవిత్ర స్నానం చేయగా, మరొక వైపు భద్రత సిబ్బంది నిఘా వేసి ఉంచారు. ఏ ప్రదేశంలోను జనాన్ని వారు దీర్ఘ కాలం గుమిగూడనివ్వలేదు. భక్తుల సందోహం మేళా ప్రదేశంలోకి క్రమపద్ధతిలో చేరుకునేలా వారు చూశారు.

# ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ..

రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత (కనెక్టివిటీ) సులభమవుతుందని, రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని సమాంతరంగా రైలు మార్గం మంజూరు కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందచాలని కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని, సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు.

సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరారు.

# ప్రాణాలు పదిలమేనా?

సొరంగంలో చిక్కుకుని ఉ న్న 8 మంది ప్రాణాలు పదిలంగా ఉన్నాయా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమై అనుమానాలకు ఆజ్యం పోస్తోంది.ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన దుర్ఘటనలో రక్షణ చర్యలు చేపట్టడానికి వచ్చిన బృందాలు అధికంగా ఉండడం చర్యలు తక్కువగా ఉండడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బృందం ఒక విధంగా రక్షణ చర్యలు చేపట్టడానికి సూచనలు చేస్తూ యంత్రాలు, ఇతర పరికరాలను సమకూర్చాలని అధికారులను కోరుతుండడం, అవన్నీ రప్పించిన సొరంగ మార్గం ద్వారా ఘటన స్థలం వద్దకు తీసుకుని వెళ్లడం సాధ్యం కాకపోవడమే ఆలస్యానికి మరో కారణంగా చెప్పవచ్చు. టన్నెల్ బోరింగ్ మెషీన్ వెనుక భాగంలో భారీ ఇనుముతో కూడిన స్ట్రక్చర్‌లు ఉండడం, అవి సొరంగం కూలిన ఘటనలో భారీ బండరాళ్లు పడడంతో చిందరవందరగా ఉన్నట్లు అక్కడి వరకు వెళ్లిన సహాయక బృందాలు చెబుతున్న దాన్ని బట్టి చూస్తే అర్థమవుతోంది. ఆర్మీ, నేవీ బృందాలు, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి బృందాలకు తోడు తాజాగా బుధవారం మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్, ఇండియా మారెన్ కమాండో బృందాలు దోమలపెంట వద్దకు చేరుకున్నా యి. పరిస్థితులకు అనుగుణంగా వారి వారి అనుభవం అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, ఇతర పరికరాలను సమకూర్చాలని చెప్పడం, వాటిని రప్పించడమే ప్రధానంగా ఆలస్యానికి కారణంగా భావిస్తున్నారు.

సొరంగంలో మట్టిదిబ్బలు, బండ రాళ్లు కూలి 8 మంది చిక్కుకోవడమే కాకుండా బోరింగ్ మెషీన్‌కు అనుసంధానంగా ఉన్న భారీ ఇనుము వ్యర్థాలను తొలగించడమే లక్ష్యంగా 5వ రోజు అధునాతన గ్యాస్, ప్లాస్మా కట్టర్లను రప్పించినట్లు మంత్రులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపారు. తాజాగా వీరి సేవలు వినియోగించుకోవడం ద్వారానైనా ఘటనా స్థలం వద్దకు చేరుకుంటారా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. వారు సొరంగంలోకి వెళ్లి అక్కడి పరిస్థితులను అంచనా వేసిన తర్వాతే పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా నీటి ఊట, బురద పేరుకుపోవడం వల్లే పనులు జరగడానికి ఆలస్యం అవుతుందని చెబుతున్నారే తప్ప 13 కిలోమీటర్ల దూరం నుంచి దానిని తొలగించడానికి అదనంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఘటనకు ముందు సహజంగా నిర్మాణం కోసం వినియోగించే ఒకే ఒక వైపు ద్వారా ఊరుతున్న నీటిని బురదను విడతల వారీగా బయటకు పంపించేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

నీటి ఊట వస్తున్న దానికి అనుగుణంగా ఔట్ పుట్ లేదని అందుకే బురద సొరంగంలో యథావిధిగా ఉందని తెలుస్తోంది.

సొరంగంలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించకుంటే రక్షణ చర్యలకు మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఒకపక్క నీటి ఊటను బయటకు పంపుతూ మరోపక్క సొరంగం కూలిన ఘటనలో పూర్తిగా దెబ్బతిన్న కన్వేయర్ బెల్ట్, ఆక్సిజన్, గాలి, నీరు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పూర్తి చేయడమే పెను సవాల్‌గా మారిందని చెప్పవచ్చు. ఒక్కో పనికి ఒక బృందం తప్ప మరో బృందం సొరంగంలోకి వెళ్లే పరిస్థితులు లేవు. బురద నీటి వ్యర్థాలను తొలగించడానికి కన్వేయర్ బెల్ట్ కీలకం కావడం, దానికి మరింత ఆలస్యం జరుగుతుండడం సర్వత్రా ఉత్కంఠకు దారితీస్తోంది. లోపలికి వెళ్లడానికి లోకో ట్రైన్ తప్ప మరో మార్గం లేకపోవడం, ఒకసారి లోకో ట్రైన్ లోపలికి వెళ్లి బయటకు రావడానికి 40 నిమిషాలు పడుతోందని నిపుణులు చెబుతున్నారు.

# భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర

భారత్ ఫార్మా రంగంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం ఆదాయం భాగ్యనగరం నుంచే వస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. బుధవారం నాడు బయో ఏషియా- 2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ ఎడిషన్ బయో ఆసియా -2025 లాంటి గ్లోబల్ కార్యక్రమం నగర వేదికగా జరగడం అభినందనీ యమని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్బీ, నల్సార్, డీఆర్డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి ప్రతిభావంతులైన యువకులు ఆయా రంగాల్లో సత్తాచా టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. హైదరాబాద్ ముత్యాల నగరం గానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్ర మంత్రి కొనియాడారు. హెల్త్ సైన్స్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఫార్మాసిటీ, మెడికల్ డివైజెస్ పార్కు వంటివి విదేశీ పెట్టుబడులను ఆకర్షించి, 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ సృష్టి దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ రంగానికి ఊతమిచ్చేందుకు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి బహుమతులు అందజేశారు.

# పంజాబ్ నుంచి అరవింద్ కేజ్రీవాల్ కొత్త ఇన్నింగ్స్..? ఢిల్లీలో జోరందుకున్న పాలిటిక్స్!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు సొంత సీటును కోల్పోయిన మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ భవిష్యత్తుపై ఊహాగానాలు జోరందుకున్నాయి. మళ్లీ తన గొంతు వినిపించబోతున్నారా? అసెంబ్లీ నుంచి ఔట్ అయినా, రాజ్యసభలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారా? మాజీ సీఎం వేస్తున్న తాజా అడుగులు దేనికి సంకేతం..?%ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ, న్యూఢిల్లీ సీటు అరవింద్ కేజ్రీవాల్ ఓటమి తర్వాత, ఇప్పుడు ఆయన రాజకీయ భవిష్యత్తు గురించి చర్చలు జరుగుతున్నాయి. కేజ్రీవాల్ తన కొత్త ఇన్నింగ్స్‌ను పంజాబ్ నుండి ప్రారంభించవచ్చంటున్నారు. ఆయన పంజాబ్ నుంచి రాజ్యసభకు వెళ్లవచ్చని చెబుతున్నారు. అయితే, ఇప్పటివరకు దీని గురించి అధికారికంగా సమాచారం లేదు. అయితే పంజాబ్‌లోని చాలా మంది ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, ప్రతినిధులు దీనిని తిరస్కరిస్తున్నారు.రాజ్యసభకు ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ వెళ్లే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి దేశ రాజధానిలో ఊహాగానాలు ఊపందుకున్నాయి. పంజాబ్‌లోని లుధియానా వెస్ట్ ఉపఎన్నికకు తమ అభ్యర్థిగా రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోరాను ఆమ్ ఆద్మీ ఖరారు చేసింది. సంజీవ్ అరోరా పేరును ఆమ్‌ఆద్మీ ప్రకటించడంతో కేజ్రీవాల్ తదుపరి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే గురుప్రీత్ గోగి ఆకస్మిక మరణంతో లూథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉంది. సంజీవ్ అరోరా పంజాబ్‌లో పెద్ద వ్యాపారవేత్త, లూథియానాకు చెందినవాడు. అతను అరవింద్ కేజ్రీవాల్ కు చాలా సన్నిహితుడిగా కూడా పరిగణిస్తారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పర్వేష్ వర్మ చేతిలో కేజ్రీవాల్ ఓటమి చెందారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు ఊరికే ఉండరని రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కేజ్రీవాల్ రాజ్యసభకు వెళతారంటూ బీజేపీ నేతల ఈమధ్య వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో పెద్దల సభలో కేజ్రీవాల్ తన గొంతు వినిపిస్తారని భావిస్తున్నారు.ఇదిలావుంటే, పంజాబ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ అంశంపై పంజాబ్ రాజకీయాలు కూడా వేడెక్కాయి. ఆ తర్వాత పంజాబ్ ప్రభుత్వ మంత్రులు, పార్టీ ప్రతినిధులు ఈ వార్తలను ఖండించారు. పంజాబ్ రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోరా స్థానాన్ని ఖాళీ చేయడం ద్వారా అరవింద్ కేజ్రీవాల్‌ను రాజ్యసభకు పంపారనే వార్తలను ఆమ్ ఆద్మీ పార్టీ ఖండించింది.



# చట్టాల్లో మార్పులు వస్తున్నాయి కానీ నేటి ఈ సమాజంలోనే మార్పు రావడం లేదు

**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** దేశంలోనే తొలి ఈ ఎఫ్ఐఆర్ నమోదు! వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసిన బాధితుడు. ఈ ఎఫ్ఐఆర్ అంటే ఏంటంటే?జమ్మూ కాశ్మీర్ లోని విల్గామ్ పోలీస్ స్టేషన్ వాట్సాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదు ఆధారంగా దేశంలో తొలి ఎలక్ట్రానిక్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ( ఈ ఎఫ్ఐఆర్) నమోదు చేసింది. ఇంతియాజ్ అహ్మద్ దార్ అనే వ్యక్తి దాడికి గురైనట్లు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఈ-ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇది డిజిటల్ పోలీసింగ్ లో కీలక మలుపు.అయితే తాజాగా దేశంలోనే తొలి ఈ-ఎఫ్ఐఆర్ నమోదు అయింది. అదే ఎలాక్ట్రానిక్ ఎఫ్ఐఆర్. వాట్సాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మూ కాశ్మీర్ పోలీసులు శనివారం తొలిసారిగా ఎలక్ట్రానిక్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్( ఈ- ఎఫ్ఐఆర్) నమోదు చేశారు. డిజిటల్ పోలీసింగ్‌లో భాగంగా హంద్వారాలోని విల్గామ్ పోలీస్ స్టేషన్ వాట్సాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు తన మొదటి ఈ-ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. దార్ తరత్‌పోరా నుండి శ్రీనగర్‌కు ప్రయాణిస్తుండగా విల్గామ్ చేరుకున్న తర్వాత, విల్గామ్‌లోని షెహ్నిపోరా నివాసితులైన ఆషిక్ హుస్సేన్ భట్, గౌహెర్ అహ్మద్ భట్ అనే ఇద్దరు వ్యక్తులు తనను తప్పుగా నిర్బంధించి తనపై దాడి చేశారని ఇంతియాజ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ




విషయాన్ని అతను పోలీసులకు వాట్సాప్ ద్వారా తెలియజేశాడు. వాట్సాప్ ద్వారా వచ్చిన సమాచారంతో విల్గామ్ పోలీసులు BNS(భారతీయ న్యాయ సంహిత) సెక్షన్లు 115(2),126(2) కింద ఈ-ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు.

## కాశీనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే





**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రసిద్ధ పురాతన ఆలయం శ్రీకాశివిశ్వనాథ్ ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణ ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు వారి కూతురు టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహా రెడ్డి శ్రేయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,బిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు మచ్చేందర్, నాగరాజు, సంగమేష్, రమేష్, భక్తులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన పంచవటి పుణ్యక్షేత్రం మరియు బోరంచ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామంలో గల ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం పంచవటీ పుణ్యక్షేత్రంలో మరియు మనుర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో గల సంగమేశ్వర స్వామి వారిని శివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ దైవ దర్శనంలో వారితోపాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, దిగంబర్ రెడ్డి, దిలీప్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## టాబ్లెట్లు వాడేవారికి షాకిచ్చిన సీడీఎస్ సీఓ



**సత్యమేవ జయతే తెలంగాణ :** టాబ్లెట్లు వాడేవారికి షాకిచ్చిన సీడీఎస్ సీఓ దేశంలోని ఔషధాల నాణ్యతను పర్యవేక్షించే సంస్థ సీడీఎస్ సీఓ టాబ్లెట్లు వాడేవారికి షాకిచ్చింది. ప్రతి నెలా మార్కెట్ నుంచి పలు రకాల మందుల నమూనాలను సీడీఎస్ సీఓ సేకరించి వాటిని పరీక్షిస్తుంది. ఈ క్రమంలోనే డిసెంబర్ 2024 నివేదిక ప్రకారం 84 బ్యాచ్‌ల మందులు నాణ్యత లేనివి(NSQ)గా ఉన్నట్లు గుర్తించింది. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే పలు రకాల మందులు, ఈ 84 బ్యాచ్‌లలో ఉన్నాయని తెలిపింది. అవి అనేక మంది ప్రాణాలతో ఆడుకుంటున్నాయని పేర్కొంది.

## సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ పలు సూచనలు చేశారు


**సత్యమేవ జయతే తెలంగాణ :** రాష్ట్రం దగ్గర పెండింగ్ అంశాలపై మోదీ లిస్ట్ 2017 నుంచి 2022 వరకు పెండింగ్ అంశాలపై దృష్టిపెట్టాలని సీఎం రేవంత్‌కి ప్రధాని మోదీ సూచన

1. ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణపథకం అమలు చేయాలి
2025 మార్చి 31 నాటికి అర్హులను గుర్తించాలి-మోదీ
2. శంషాబాద్ ఈఎస్ఐ నిర్మాణానికి రూ.150కోట్లు ఇవ్వాలి
3. మావోయిస్టు ప్రాంతాల్లో రోడ్లకు అనుమతులివ్వాలి
4. బీబీనగర్ ఎమ్స్ కి రూ.1365.95 కోట్లు చెల్లించాలి
5. రెండు రైల్వే ప్రాజెక్టలకు అటవీ అనుమతులివ్వాలి
6. పెండింగ్‌లో మూడు నీటి పారుదల ప్రాజెక్టలు-మోదీ

ప్రాజెక్టల అంచనాలను సవరించి పంపాలని మోదీ సూచన పెండింగ్ ప్రాజెక్టలపై త్వరలో నిర్ణయిస్తామని-సీఎం తెలిపారు



## హత్నూర మండల వ్యాప్తంగా శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు





**సత్యమేవ జయతే/హత్నూర:** మహాశివరాత్రి పుష్కరించుకొని సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల, దౌల్తాబాద్, హత్నూర, తదితర గ్రామాలలో ఆలయాల్లో భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి సందర్భంగా ఉదయం నుండే భక్తులు ఆలయాలకు వచ్చి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. కాసాల గ్రామంలో శివాలయంలో తహశీల్దార్ ఫర్విన్ షేక్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లి పిల్లా పాపాలతో పాడి పంటలతో విరజిల్లాలని ఆ పరమశివుని వేడుకున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నలు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ మెతుకు ఆనంద్



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్:** బుధవారం మహాశివరాత్రి సందర్భంగా... వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వికారాబాద్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి పి ఏ సి . ఎస్ వైస్ చైర్మన్ పాండు, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, వికారాబాద్ మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, కోట్ పల్లి మండల అధ్యక్షులు లిసుందరి అనిల్, వికారాబాద్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, వికారాబాద్ మండల బీసీ సెల్ విభాగం అధ్యక్షులు మల్లేష్ యాదవ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, మండల సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ నాయకులు హన్మంత్ రెడ్డి, పెద్ది అంజయ్య, బి టి ఎస్ నర్సింహా, వెంకటాపూర్ తండా శీను తదితరులు పాల్గొన్నారు.

## కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు సంగారెడ్డి జిల్లా నాయకులు



**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** మెదక్ జిల్లా శంకరంపేట్ మండలం కొప్పోల్ లోని ఉమా సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు వారి సోదరులు సంగారెడ్డి జిల్లా నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి. దర్శించుకున్న తర్వాత మహాశివరాత్రి విశిష్టత తెలిపినారు. వారితో మండలం నాయకులు మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు నారగౌడ్, సంగమేష్ సెట్,అంజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి. సాయిరెడ్డి. పెర్మాండ్లు గౌడ్ మాజీ ఎంపీటీసీ లు,యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులుహరిప్రసాద్ రెడ్డి,బి.రాజు, శ్రీను నాయక్ ,ఇతర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పోలీస్ స్టేషన్‌లో దారుణం

**- బంగారం డబ్బుల కోసం వృద్ధురాలిని హత్య చేసిన దుండగులు - హత్య కేసును సేదించిన పోలీసులు మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించిన వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి**



**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ :** వికారాబాద్ జిల్లా కోట్ మరుపల్లి లో దారుణం చోటుచేసుకుంది. ఒంటరిగా ఉంటున్న వినోద అనే వృద్ధ మహిళ ను ఈనెల 24 న హత్య చేసి బంగారం నగదును అపహరించారు గుర్తు తెలియని దుండగులు, మృతురాలి కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మర్పల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టి 48 గంటలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అదే గ్రామానికి చెందిన A1 సోనాలియ రాజు, A2 నాయక్ వాడి షఫీ ఉద్దీన్ A3 బేగరి నర్సింలు అనే నిందితులు పేకాట మద్యానికి బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలని వృద్ధురాలిని హత్య చేశారని తమ దర్యాప్తు లో తేలిందన్నారు వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, అన్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఐదు వెయ్యి ల రూపాయల విలువగల బంగారం లాకెట్ 21 వెయ్యి ల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు,. ఏ వన్ నిందితుడు సోనాలియ రాజు 2014 లో రాయితో కొట్టి తన తల్లిని హత్య చేసిన కేసులో నిందితుడు ఉన్నాడు . వీరి ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండు తరలించామని డీఎస్పి తెలిపారు...

## భూకైలాస్ కోటీశ్వర దేవాలయములో ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ ప్రభుత్వ విప్ చిప్ పట్నం మహేందర్ రెడ్డి .



**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్ :** తాండూర్ పట్టణంలోని కోటేశ్వర దేవాలయం, భకైలాస్, బసవేశ్వర నగర్ లోని చేరువేంటి ఈశ్వరుడి గుడిలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పరమశివుడికి హరతులు ఇచ్చి మొక్కులు చెల్లించి,పరమశివుడి కృపా కటాక్షాలు తాండూర్ ప్రజలపై ఎల్లవేళలా ఎండాలని ఆకాంక్షించిన పట్నం మహేందర్ రెడ్డి . వారితో పాటు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయ కర్త కర్ణం పురుషోత్తం రావు గారు,గడ్డలి రవీందర్ యువ నాయకులు బిర్కెట్ రఘు, భగవాన్, శివానంద్, సిద్ధూ, ఆనంద్ గౌడ్ మరియు తదితరులు పాల్గున్నారు.

## రావుల పల్లి గ్రామంలోని పీతంబేశ్వర స్వామి నీ దర్శించుకున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..



**సత్యమేవ జయతే వికారాబాద్‌టౌన్ :** మహాశివరాత్రి సందర్భంగా మర్పల్లిమండలం రావులపల్లిలి గ్రామంలోని పీతంబేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు...



సత్యమేవ జయతే



## నేవీ ఉద్యోగం వదిలి గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాల వైపు అడుగుపెట్టిన హైకోర్టు న్యాయవాది పి గోవర్ధన్ రెడ్డి

**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్...** వికారాబాద్ మండలంలోని సిద్దులూరు గ్రామానికి చెందిన, ప్యారం గోవర్ధన్ రెడ్డి హైకోర్టు న్యాయవాది, మారుమూల గ్రామమైన, ఒక రైతు కుటుంబంలో, జన్మించిన, తల్లిదండ్రులు రామలింగారెడ్డి, సుగుణమ్మ దంపతులకు జన్మించిన, గ్రామంలో పుట్టి పెరిగి గ్రామ అభివృద్ధి కోసం, ఎంతో సేవ చేయాలని తపనతో ఆయన ఒక దేశ సైనిక విభాగంలో సేవ చేయడానికి అవకాశం ఉన్న నేవీ ఉద్యోగం వదిలి, గ్రామ అభివృద్ధి కోసం , గ్రామ ప్రజల ఆశీర్వాదంతో తన చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు రెండు లక్షలు రూపాయలు ఫర్నిచర్ విద్యార్థులకు అందించడం జరిగింది, బాగా చదువుకోవాలని, గ్రామాలలో ఎట్లా సేవ చేయాలి, సిద్ధలూరు గ్రామంలో పురాతరమైన సోమేశ్వర్ ఆలయం గానీ, ఆంజనేయ స్వామి, ఆలయము గాని, అమ్మవారి ఆలయం గానీ, ఆసిరికాన్ మజీదులు గాని, గ్రామ ప్రజల పెద్ద మనసుతో మా తాత మునితాతల గ్రామంలో కులాలకు అతీతంగా పీర్ల పండుగ గాని గ్రామంలో జరిగే అందరి సమక్షంలో జరుగుతుంది, మహా కుంభమేళా నుండి జలము తీసుకు రావడం జరిగింది , గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న ప్రజలు అందరూ బాగుండాలి, అందులో నేనుండాలి అని, గోవర్ధన్ రెడ్డి న్యాయవాది, రాజకీయాలకు అడుగుపెట్టిన తర్వాత రాజకీయాలు గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడాలి కానీ తన స్వార్థం కోసం రాజకీయాలు చెయ్యొద్దని , అవకాశం వస్తే సమాజం కోసం సమాజంలో ఎలా అభివృద్ధి చేయాలి , ఎలా ముందుకు పోవాలని నా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం నా ప్రజల కోసం సేవ చేస్తాను, హైకోర్టు

## శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు





మెట్రో న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం వద్ద గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి ఆలయం నందు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచి మహిళా భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో భక్తులు హరహర మహాదేవ శంభో శంకరా అంటూ నినాదాలు చేస్తూ స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన విశ్వనాథ ఆలయం నందు శివరాత్రి రోజున పూజలో పాల్గొన్న వారికి మహాదేవుని ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఇవో లక్ష్మణరావు, ఉత్సవాల సందర్భంగా సేవలు చేసిన వారిని ఘనంగా సన్మానించారు. ఆలయంలో జరిగిన పూజలలో సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు. గురువారం నాడు ఆలయంలో ఉదయం పూట రుద్రాభిషేకాలు, రాత్రి అన్నపూర్ణ విశ్వనాథ స్వామి వారి కళ్యాణం కన్నులపండువగా నిర్వహిస్తామని తెలిపారు. స్వామి వారి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని వారు తెలిపారు.



## ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి సి పి ఎం జిల్లా కార్య దర్శి ఆర్ మహిపాల్ ..

**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.** బుధవారం మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం మాసయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ సిరిపురం గ్రామం తో పాటు మర్పల్లి మండలంలోని అనేక గ్రామాలలో ఉపాధి పనులు నేటికీ ప్రారంభం కాలేదు. ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించి రోజు కూలి 600 చొప్పున ఇవ్వాలి. 200 రోజుల పని దినాలు కల్పించాలి. గ్రామాల్లో ప్రభుత్వ భూమి చాలా చాలా ఉంది. ఇల్లు లేని ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. పేదలు ఇల్లు కట్టుకునేందుకు పది లక్షల చొప్పున ప్రభుత్వం డబ్బులు ఇవ్వాలి. స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల గడుస్తున్నా నేటికీ గ్రామాలలో రోడ్లు అధ్వానంగా తయారైనఈ, మురుగునూరు రోడ్లపై ఎరులై పారుతుంది. పట్టించుకునే నాధుడే కరువైన్రు గ్రామంలో సిసి రోడ్లు వెంటనే ప్రతి గల్లీలో వెయ్యాలని, గ్రామంలో వీధిలైట్లు మంచినీళ్ల సౌకర్యం కల్పించాలి. స్మశానవాటికల చుట్టూ ప్రహరీ గోడలు, కరెంటు, మంచినీళ్ళ సౌకర్యం ఏర్పాట్లు చెయ్యాలి. గ్రామాలలో ఉపాధి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం (ఉంది)కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు



చేయాలని ప్రభుత్వానికి కోరుతున్నాము. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్, లైబ్రరీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు పేదల పక్షాన ఎర్రజెండా అండగా ఉండి పోరాటాలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పద్మారావు, ఎన్ బాబు, కే బాబు, మాసయ్య, బి గోపాల్ ,ఎన్ బాబు, రవి, జె శ్రీను, కే కృష్ణ, ఆంజనేయులు, పాండు ,బాబు ,జైపాల్ రసయ్య ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## కేతకి సంగమేశ్వరుని దర్శించుకున్న జహిరాబాద్ పార్లమెంటు సభ్యులు





**సత్యమేవజయతేబినారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంఘం లోని ప్రసిద్ధ దక్షిణ కాశీ గా పేరుగాంచిన శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజల్లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమృత పుష్కరణలో జల లింగానికి పూజలు నిర్వహించి గర్భాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ నిర్వాహకులు ముందుగా ఎంపీకి ఘన స్వాగతం పలికారు. పూజారులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఆ తర్వాత వారు మాట్లాడుతు సృష్టిలో ప్రతి అణువు పరమ శివుడే అని, పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని వారు కోరుకున్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, ఆలయ ఈవో రుద్రయ్య స్వామి, సృజన్ పాటిల్, శేఖర్ పాటిల్,భాస్కర్ రెడ్డి, అశోక్,నవాజ్ రెడ్డి, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, బంటు శేఖర్,ఇతర నాయకులు,భక్తులు తదితరులు కలరు




## మే 9న రష్యాకు ప్రధాని మోదీ?

సత్యమేవజయతేతెలంగాణప్రధాని మోదీ రష్యా పర్యటనకు మే9న వెళ్లనున్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో రష్యా విజయం సాధించిన విషయం తెలిసిందే. కాగా, ఈ యుద్ధం జరిగి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాస్కోలోని రెడ్ స్క్వేర్ వద్ద పరేడ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉందని రష్యన్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇందులో భారత సైనిక దళం కూడా పాల్గొననున్నట్టు ముఖ్య సమాచారం.

## శ్రీ కాశీనాథ్ మందిర్‌లో కాశీ విశ్వేశ్వర స్వామి వారిని అలాగే కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే దంపతులు








**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని అతి పురాతన దేవాలయం శ్రీ కాశీనాథ్ మందిర్ లో కాశీ విశ్వేశ్వర స్వామి వారిని అలాగే మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి నారాయణఖేడ్ శాసనసభ్యుల దంపతులు అనంతరం వారు స్వామివారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఈ మహాశివరాత్రి సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలపై ఆ స్వామివారి చల్లని చూపు ఉండాలని స్వామి వారినీ వారు వేడుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజి రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ , తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మాజీ కౌన్సిలర్లు వివేకానంద, హనుమా%శీ%డ్లు,మాజీ జడ్పీటీసి సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు నారా గౌడ్ ,సంగమేశ్వర్ సెట్, అంజిరెడ్డి,రాజశేఖర రెడ్డి,సాయి రెడ్డి,పెర్మాండ్లు గౌడ్,కాశినాథ్ సేట్,మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక సంవత్సరం దాటిపోయింది.. నా స్కూటీ ఎక్కడ?"



**సత్యమేవ జయతే నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ యువచైతన్య డిగ్రీ కాలేజీ ముస్లిం విద్యార్థిని ప్రశ్నిస్తోంది. స్కూటీ ఎప్పుడొస్తుంది? కాంగ్రెస్ హామీలు ఎప్పుడూ అమలు అవుతాయి?
సంక్షేమ పథకాలు, విద్యార్థుల భవిష్యత్తు, మహిళల సౌకర్యాలు – ఇవి ఎన్నికల నాటకమా?ఒక సంవత్సరం దాటిపోయినా గ్యారంటీలు గాలిలో కలిసిపోయాయి. ఇక ప్రజలే ప్రశ్నిస్తారు అని విద్యార్థినులు వాపోయారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, గడ్డం ప్రసాద్ కుమార్..





**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ :** వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మున్సిపల్ పరిది లోని ఆనంతగిరిపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆలయ అర్చకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు శాలువాతో సన్మానం చేశారు. పూజ కార్య క్రమంలో 10 వార్డ్ కౌన్సిలర్ రెడ్డే నాయక్ వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ వికారాబాద్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


## రాములు నాయక్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**దినేష్ నాయక్**

**గిరిజన విద్యార్థి సంఘం ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు**




పుల్కాల్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం లంబాడి సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి తెలంగాణ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవీని మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నేత రాములు నాయక్ కు బాధ్యతలు ఇచ్చి వారి గౌరవానికి తోడ్పడాలని దినేష్ నాయక్ తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో దినేష్ నాయక్ మాట్లాడుతూ లంబాడి సామాజిక వర్గంలో ఆయనను మించిన నాయకుడు మరొకరు లేరని ఆయన తెలంగాణ ఉద్యమం కోసం కృషి చేశారని అదేవిధంగా మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషిచేశారు. గతంలోనూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్షిరామ్ గారితో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు ఎప్పుడు ఉద్యమాల్లో ఉండే వ్యక్తికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఉంటే మా గిరిజనుల బతుకులు కూడా మారవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు" రాములు నాయక్ గారు మూడు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవీకాలం ఉండంగానే పదవిని సైతం త్యాగం చేసి బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలనకు, వ్యతిరేకంగా పోరాటం చేసి పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలాంటి డైనమిక్ లీడర్ అలాంటి ధైర్యవంతుడు గిరిజనులకు ఎంతైనా అవసరం అలాగే కాంగ్రెస్ పార్టీకి కూడా అవసరమని భావిస్తూ ఇలాంటి వారికి పదవిని ఇచ్చి సత్కరించాలని ప్రభుత్వానికి " గిరిజన సంఘాల నాయకులు వేడుకుంటున్నారు.

## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ను సన్మానించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.. హైదరాబాద్ లోని జరిగిన 7వ మాస్టర్ గేమ్స్ తెలంగాణ స్టేట్ చాంపియన్ షిప్-2025లో 70 సంవత్సరాలకు పైబడిన కేటగిరీలో జావెలిన్ త్రోలో ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాదించిన మొదటి స్థానంతో మెరిట్ సర్టిఫికెట్ పొందిన మాజీ గ్రంధాలయ చైర్మన్ యం.డి. హాఫీజ్ గారిని అభినందించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జనతా బజార్ మేనేజర్ తస్వర్ అలీ మరియు వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిల్ల పాటి రాజశేఖర్ రెడ్డి వికారాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సామ రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తా తాండూరు ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. తాండూర్ పట్టణంలోని స్టేషన్ హనుమన్ దేవాలయ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన శంకర్ రావు వెంకటేశం నారాయణ శ్రీధర్ నరహరి తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకగా కలిశారు ఎమ్మెల్యేను శాలువతో సన్మానం చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి నా యొక్క బాధ్యతగా కృషి చేస్తానని తమ వత్తు సహాయం చేస్తానని అన్నారు .

## దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తా తాండూరు ఎంఎల్ఏ మనోహర్ రెడ్డి.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. తాండూర్ పట్టణంలోని స్టేషన్ హనుమన్ దేవాలయ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన శంకర్ రావు వెంకటేశం నారాయణ శ్రీధర్ నరహరి తాండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకగా కలిశారు ఎమ్మెల్యేను శాలువతో సన్మానం చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి నా యొక్క బాధ్యతగా కృషి చేస్తానని తమ వత్తు సహాయం చేస్తానని అన్నారు .

# బంగారం కోసం వృద్ధురాలి హత్య

**హత్య కేసును చేదించిన వికారాబాద్ డివిజన్ పోలీసులు, వివరాలను వెల్లడించిన వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన వినోద అనే వృద్ధురాలును చంపేసి వాళ్ళ ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు
అదే గ్రామానికి చెందిన రాజు, నర్సింలు, షఫీ యుద్దీన్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం, 21000/- రూపాయలు చోరీ చేసి బయటికి వెళ్లే సమయంలో వినోద అనే వృద్ధురాలి నిద్రలోనుంచి లేచి ఆ ముగ్గురిని చూసి అరిచింది. వారు చోరీ చేసిన విషయాలు బయటకు చెప్తదని భావించిన ఆ ముగ్గురు వృద్ధురాలును ఇంట్లోనే చంపేసి, ఎవరు గుర్తుపట్టకుండా ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు మరియు ఇంట్లో ఉన్న బీరువాను తగలబెట్టేశారు .

అదే గ్రామానికి చెందిన కొంతమంది ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరిగారు అనే సమాచారం పోలీసులకు తెల్పడంతో పోలీసులు చాలా చకచక్యంగా ముగ్గురును అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలు వినోద ను తామే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారు.మృతురాలి కుమార్తె విమలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఈరోజు మీడియా ముందు ప్రవేశపెట్టారు.బంగారు లాకెట్, 21,000 రూపాయలు వారినుండి స్వాధీనం చేసుకున్నారు.

## భక్త జనకోటికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీశ్‌రావు

సత్యమేవ జయతే %-% సిద్దిపేటసిద్దిపేట : తెలుగు ప్రజలందరికీ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.మహాశివరాత్రి సందర్భంగా సిద్దిపేట శ్రీ ఉమా పార్థివ కోటిలింగాల దేవాలయంలో స్వామి వారిని బుధవారం ఉదయం హరీశ్‌రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. స్వామి వారి దయతో కేసీఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతంలో కాళేశ్వరం జలాలు పరవళ్లు తొక్కుతున్నాయని అన్నారు. ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.
ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కేటీఆర్ అన్నారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.




## ఏ నోట విన్నా ప్రసన్న హరికృష్ణ మాటే.

**ఏ నోట విన్నా ప్రసన్న హరికృష్ణ మాటే.**

**లి మెజారిటీ ప్రజల మద్దతు ప్రసన్న హరికృష్ణ వైపే**

**- పార్టీల అభ్యర్థులపై విశ్వాసం లేదంటున్న గ్రాడ్యుయేట్లు**

**్ణ కార్పొరేట్లకు,పారిశ్రామిక వేత్తలకు టికెట్ లు ఇస్తే నిరుద్యోగుల కష్టాలు ఎలా తెలుస్తాయి**

**- తారుమారైన పబ్లిక్ టాక్**




సత్యమేవ జయతే -హైదరాబాద్
1. కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి
ఎమ్మెల్సీ ఎన్నికలు మొదలు తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేరు అత్యధికంగా పేరు వినబడడంతో అతని గెలుపు ఖాయం అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పేద, మధ్యతరగతి ప్రజలను లక్షల ఫీజులు వసూలు చేసుకుంటూ ఏ కొందరి విద్యార్థుల ఫీజుల విషయంలో చొరువ చూపనీ వ్యక్తి నేడు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థిగా పట్టభద్రుల పక్షాన ఎలా నిలబడతాడనేది ప్రశ్నార్ధకంగా మారడంతో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పైన నెగటివ్ టాక్ ప్రజల్లో మరియు పట్టభద్రులలో కూడా ఊపందుకొని నామినేషన్ కు ముందు ఉన్నటువంటి గ్రాఫ్ క్రమంగా తగ్గి నేడు అధికార పార్టీ కనీసం గెలుస్తామని కూడా చెప్పుకోలేని స్థాయిలోకి వెళ్లారంటే ఏ స్థాయిలో నెగెటివ్ టాక్ వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు.
2. బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి
కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలలో పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక ఓటు బ్యాంక్ వచ్చిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది బిజెపి మాత్రమే.. అలాంటి అంచనాల మీద ఆ పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి గ్రాఫ్ కూడా రోజురోజుకు క్రమంగా తగ్గిపోయింది. మొదట్లో గెలిచేంత పబ్లిసిటీ కాకపోయినా గట్టి పోటీ అని అనుకున్నారు. కానీ పార్టీకి ఎన్నో డబ్బులు ఇచ్చి టికెట్ కొనుక్కున్నాడని వార్తా ప్రచారం కాగా ఆ వార్తతో తమ పార్టీ కూడా డబ్బులకే టికెట్లు ఇవ్వడం లాంటివి బిజెపి కార్యకర్తలకు అసహనం కలిగించే విషయం. అలాగే నామినేషన్ కంటే ముందు రోజుల్లో పేరు ముందు డాక్టర్ అనే పేరు పెట్టుకోవడం, నామినేషన్ లో డిగ్రీ వరకే పట్టా ఇవ్వడం లాంటి నెగటివ్ టాక్ తో పూర్తిస్థాయి గ్రాఫ్ ను పోగొట్టుకున్నారు. సొంత పార్టీ కార్యకర్తల్లోని వారె అసహనాన్ని వ్యక్తం చేయడంతో అతని ఓటమి దాదాపుగా ఖరారు అయినట్టే అని పట్టభద్రుల ముచ్చట్లు...
3. బిఎస్పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ
మొదట్లో ఉద్యోగం రాజీనామా చేసిన వ్యక్తిగా పబ్లిషర్ నిర్వాహకుడిగా ఒక మోస్తరు ప్రచారంతో మొదలుపెట్టిన అతని ప్రస్థానం నేడు బలమైన అభ్యర్థిగా నిలబడడానికి కారణం చదువుకున్న పట్టభద్రులే...
రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు తారస్థాయికి చేరడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఏ ప్రభుత్వాలు వచ్చిన కనీసం కనికరం చూపడం లేదని ఈసారి శాసనమండలిలో తమ గొంతుక ప్రసన్న హరికృష్ణ మాత్రమే నిలబడగలడు అనే ప్రగాఢ విశ్వాసం ప్రతి ఒక్క పట్టభద్రుల మెదడులో నాటుక పోవడమే అతని బలం. మిగతా అభ్యర్థులు కార్పొరేట్ వ్యవస్థలకి అనుసంధానంగా ఉండడం, వారి వల్లే పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్య అనే అందనీ ద్రాక్షను ఇంకా దూరం చేయాలని కుట్రను కార్పొరేట్ వ్యవస్థకు విరుద్ధంగా నడిచే కేవలం ప్రసన్న హరికృష్ణ మాత్రమే కనపడేలా సమస్యల గొంతు నిలబడగలడు అనే నమ్మకాన్ని ప్రతి ఒక్కరిలో నింపడం ప్రసన్న హరికృష్ణకు ప్లస్.
పార్టీ ఏదైనా ప్రజల తరపున నిలబడాలని ఒక ఆకాంక్ష అతనిలో ఉందని అన్ని పార్టీలో ఉన్న పట్టభద్రులు అంటే చదువుకున్న సమర్థులు ఇప్పుడున్న అభ్యర్థులలో మెరుగైన వ్యక్తి గా ప్రజలకు వార్త వెళ్లడం దానికి అనుగుణంగానే ప్రజలు స్పందించడం అతని గెలుపుకు సమర శంఖం పూరింది అనడానికి నిదర్శనం. పార్టీలు ఏదైనా పనిచేయడానికి నిబద్ధత, కష్టం విలువ తెలిసినవాడికి పగ్గాలు చేపడితే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకమే ప్రసన్న హరికృష్ణ ఆయుధం.

## నీళ్లు సరిగ్గా తాగకపోతే వచ్చే సమస్యలు ఏంటో తప్పని సరిగా తెలుసుకోండి :-

నీళ్లు సరిగ్గా తాగకపోతే వచ్చే సమస్యలు ఏంటో తప్పని సరిగా తెలుసుకోండి :-
సత్యమేవ జయతే - హెల్త్ టిప్స్
ప్రస్తుతం సమాజంలో రోజు ఒక్క బాటిల్ తాగేవారికన్న .. మీరు మంచి నీళ్ల రోజుకు ఎన్ని సార్లు తాగుతారంటే...దాహం వేసినప్పుడు తాగుతా అంటారు. కాని నిజానికి రోజు ఏసీ గదుల్లో ఉంటూ ఎంత మంది నీళ్లు తాగుతున్నారు ? ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక లీటర్ కూడా నీళ్లు తాగి ఉండరు. ఇది ఏ ఒక్కరి సమస్య కాదు... నీళ్లు స తాగాలంటే బద్ధకంగా ఫీలయ్యేవారందరి సమస్య. ఈ శరీరానికి నీళ్లు తాగడం చాలా అవసరం. ఎందుకంటే.. మనుషుల శరీరం మూడోవంతు నీటితోనే నిర్మాణమై ఉంటుంది. కాబట్టి నీళ్లు సరిగా అందకపోతే.. శరీరంలో అనేక సమస్యలు ఎదురవుతాయి.
1.మీరు కుర్చుని లేవలేక పోతున్నారా... కీళ్లు, కండరాలు నొప్పులతో అవస్తపడుతున్నారా...అయితే మీరు తక్కువ నీళ్లు తాగుతున్నారన్నమాట. ఎందుకంటే.. కీళ్ల మధ్యలో ఉండే కార్టిలేజ్ 80 శాతం నీటితో నిర్మితమై ఉంటుంది. మీరు నీళ్లు తక్కువగా తాగినప్పుడు ఈ నొప్పుల వస్తాయి..
2. తలనొప్పి తరచుగా నీరు తక్కువగా తాగినప్పుడు మీకు తలనొప్పి వేధిస్తుంటుంది. ఆక్సిజన్ తక్కువగా అందడం, బ్రెయిన్ కి బ్లడ్ తక్కువ అందడం వంటివి డీహైడ్రేషన్ ద్వారా కలుగుతాయి. దీంతో తలనొప్పి వస్తుంది.
3. జీర్ణవ్యవస్థకు కూడా నీళ్లు చాలా అవసరం. డీహైడ్రేషన్ కారణంగా, ఫ్లూయిడ్స్ తక్కువగా అందడం వల్ల ఈ సమస్య కనిపిస్తుంది. 4. అలసట ,ఎనర్జిటిక్ గా, యాక్టివ్ గా లేకపోవటం అనేవి తక్కువ నీరుకు సంబంధించినదే... బ్లడ్ ప్రెజర్ తగ్గిపోతుంది.



దీనివల్ల ఆక్సిజన్ సరిగా అందదు. ఇలాంటి లక్షణాలు మీలో కనిపించాయి అంటే.. మీరు శరీరానికి కావాల్సిన మోతాదులో నీళు తాగడం లేదని అర్థం.
5. యూరిన్ కలర్ మీ శరీరం డీహైడ్రేట్ అయిందని తెలిపే ముఖ్య లక్షణం మీ యూరిన్ కలర్. అలాగే తరచుగా యూరిన్ కి వెళ్లకపోయినా.. మీరు సరైన స్థాయిలో నీళ్లు తాగడం లేదని గుర్తించాలి. రోజుకి 4 నుంచి 7 సార్లు యూరిన్ కివెళ్లాలి. అలాగే మీ యూరిన్ కలర్ ఎల్లో కలర్ లో ఉంది అంటే కూడా మీరు నీళు తాగడం లేదని గుర్తించాలి.
6. బ్రెయిన్ ఫంక్షన్ పైనా ఇది ప్రభావం చూపుతుంది. మీ మూడ్, మెమరీ, డెసిషన్, ఏకాగ్రత వంటివాటిపై కూడా ఇది ప్రభావం చూపుతుంది.
7. పెదాలు ఆరిపోవడం , చర్మం ప్రకాశవంతంగా ఉండకపోవటం, పొడిబారిపోవటం.
అలాగే చెమట కూడా చాలా తక్కువగా పట్టడం. ఇవే మీరు సరిగ్గా నీళ్లు తాగటం లేదని చెప్పే సంకేతాలు...
ఇకపై ఈ సిగ్నల్స్ కనిపించిన వెంటనే నీళ్లు తాగటం అలవాటు చేసుకోండి.
వ్రైటేడ్ బై ..... విక్రమ్ బత్తుల ......



## హైదరాబాద్‌లో పోసాని కృష్ణమురళి అరెస్ట్.. ఏపీకి తరలింపు

హైదరాబాద్‌లో పోసాని కృష్ణమురళి అరెస్ట్.. ఏపీకి తరలింపు
సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : రాయదుర్గం మైహోమ్ భుజాలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. టాలీవుడ్ డైరెక్టర్, నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇప్పటికే పోసానిపై ఆంధ్రప్రదేశ్‌లో పలు కేసులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో పోసాని కృష్ణమురళిని అరెస్టు చేసి ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారు. పోసాని అరెస్టుపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. ఏపీ పోలీసుల తీరు బాగోలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

## మంత్రాల నెపంతో వృద్ధురాలి హత్య.. ఆపై బంగారు, వెండి ఆభరణాలు దొంగిలింత



సత్యమేవ జయతే - చిట్యాల

చిట్యాల : మంత్రాల నెపంతో వృద్ధురాలిని హత్య చేసిన ఘటన టేకుమట్ల మండలంలోని గర్మిళ్ళపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బుధవారం చిట్యాల సర్కిల్ కార్యాలయంలో సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సంపత్ రావు మాట్లాడారు. డీఎస్పీ కథనం మేరకు.. టేకుమట్ల మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన సొరపాక వీరమ్మ(70) ఈనెల 19న చింతపండు అమ్ముకుంటూ పక్క గ్రామమైన గర్మిళ్లపల్లికి వెళ్లి అదృశ్యమైంది. తెల్లవారి తన కుమారులు ఇట్టి విషయాన్ని గుర్తించి వారి బంధువుల ఇల్లు, చుట్టుపక్కల ప్రాంతాలను వెతకగా ఆమె ఆచూకీ లభ్యం కాలేదన్నారు. కాగా ఈనెల 23న బోయినపల్లి, గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్న పసిక మనమ్మకు చెందిన వ్యవసాయ బావిలో నుండి వెలువడిన దుర్గంధ వాసనను గమనించిన బాటసారి బొయిని సంపత్ బావి దగ్గరకు వెళ్లి చూడగా ఒక గుర్తు తెలియని శవం నీటిపై తెలియాడుతూ కనబడినట్లు చెప్పారు.దీంతో తాను గ్రామస్తులకు సమాచారం అందించగా గ్రామస్తులు వచ్చి అట్టి శవాన్ని బయటకు తీసి పరిశీలించగా అట్టి శవం సొరపక వీరమ్మదిగా గుర్తించినట్లు చెప్పారు. అట్టి మహిళను గుర్తు తెలియని వ్యక్తులు చంపి చేతులు వెనుకకు తాడుతో కట్టి గోనె సంచిలో కుక్కి బావిలో వేసినట్లుగా కుటుంబ సభ్యులు టేకుమట్ల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని పోలీసు దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా గర్మిళ్ళపల్లిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, ఇతర టెక్నికల్ సాక్షాలు ద్వారా కొంతమంది అనుమానితుల్ని విచారణ చేస్తుండగా బోయినపల్లి గ్రామానికి చెందిన బోయిన మల్లయ్య ఏ-1గా, పుట్టకొక్కుల శ్రీనివాస్ ను ఏ-2 గా, గర్మిమిళ్ళపల్లికి చెందిన మద్దెల సిద్దును ఏ-3లుగా పోలీస్ స్టేషన్ నందు లొంగిపోయినట్లు వెల్లడించారు.

వృద్ధురాలు వీరమ్మ హత్యకు కారణం ఇదే..

బోయిని మల్లయ్య చిన్న కూతురుకి అనారోగ్యం కారణంగా ఎన్ని హాస్పిటల్స్ తిరిగిన నయం కాకపోవడంతో తన ఇంటికి సమీపంలో నివాసముంటున్న సోరపాక వీరమ్మ మంత్రాలు చేస్తుందనే అనుమానం పెంచుకున్నాడు. దాంతో ఆమెను చంపితే తన కూతురు ఆరోగ్యం బాగుపడుతుందని నమ్మిన మల్లయ్య తన బంధువైన పుట్టకొక్కుల శ్రీనివాస్ అలియాస్ కిట్టు, కిట్టు స్నేహితుడైన మద్దెల సిద్ధుల సహాయం కోరగా వారు అందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. దాదాపు రెండు నెలల నుండి వీరమ్మ కదలికలను గమనిస్తూ ఈనెల 19న సాయంత్రం వీరమ్మ ఒంటరిగా గర్మిళ్లపల్లి వైపు వెళ్లడం చూసి ఇదే సరైన సమయం అని భావించి మల్లయ్య, కిట్టు ఇద్దరు కూడా సిద్దు బైక్ మీద వెళ్లి గర్మిళ్ళపల్లి సెంటర్ నుండి తిరిగి వస్తున్న వీరమ్మని వెంబడించి పసిక మనమ్మ వ్యవసాయ బావి వద్దకు రాగానే చుట్టుపక్కల ఎవరూ లేనిది గమనించి ఇద్దరు కలిసి వృద్ధురాలిని చెట్లపొదల్లోకి తీసుకెళ్లారు.మల్లయ్య గొంతు నులమగా కిట్టు రెండు కాళ్లు చేతుల్ని పట్టుకున్నట్లు తెలిపారు. వృద్ధురాలు మృతి చెందిన తర్వాత ఆమె శరీరం పైన ఉన్న సుమారు రెండు తులాల బంగారు గొలుసు, 30 తులాల వెండి కడియాలు తీసుకొని సిద్దు ద్వారా గోనెసంచి, తాడు తెప్పించుకొని వీరమ్మ చేతులు కట్టేసి గోనెసంచిలో కుక్కి ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని బావిలో వేసి వెళ్లిపోయినామని నేరం ఒప్పుకున్నట్లు చెప్పారు. దీంతో బుధవారం నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు డిఎస్పి పేర్కొన్నారు.ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మవద్దని, దీనికి అపనమ్మకమే బలమైన కారణమని, ఆరోగ్య సమస్యలు అనేవి వారు నివసించే పరిసరాలు, వాతావరణ మార్పు, జన్యు సంబంధమైన కారణాలతో వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కేసును త్వరితగతిన చేదించిన చిట్యాల సీఐ మల్లేశ్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, సిబ్బంది ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది మహేందర్, నాగరాజు, రంజిత్, సతీష్ లను డిఎస్పి అభినందించినారు.

## : పూసలమ్ముకునే మోనాలిసా నుంచి ఐఐటీ బాబా వరకూ..

### జనాల్ని ఆశ్చర్యపరిచిన సంఘటనలు





సత్యమేవ జయతే - ఉత్తరప్రదేశ్

ఉత్తరప్రదేశ్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా మరికాసేపట్లో ముగియనుంది. 45 రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఇక ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక అనుభవాలనే కాదు.. విచిత్రమైన సంఘటనలూ ఎన్నో వెలుగులోకి వచ్చాయి. పలు ఘటనలు జనాల్ని ఆకర్షించాయి. కుంభమేళా ముగింపు వేళ.. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

- పూసలమ్ముకునే మోనాలిసా.. రాత్రికి రాత్రే స్టార్

ఇందులో ముందుగా చెప్పుకోవాల్సింది మూసలమ్ముకునే మోనాలిసా భోస్లే గురించి. మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఆ అమ్మాయి రాత్రికి రాత్రే స్టార్ అయిపోయింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కాళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు. ఈ ఫొటోలు, వీడియోలే ఆమెను రాత్రికి రాత్రే స్టార్‌ని చేశాయి. ఏకంగా బాలీవుడ్ సినిమాలో నటించే ఆఫర్ తెచ్చిపెట్టాయి. డైరెక్టర్ సనోజ్ మిశ్రా తన సినిమాలో మోనాలిసాకు ఛాన్స్ ఇచ్చారు. డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు.

- ఐఐటీ బాబా..

ఐఐటీ బాంబేలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చదువుకున్న అభయ్ సింగ్ ఇప్పుడు బాబాగా అవతరించారు. ఐఐటీ బాబాగా పిలుస్తున్నారు. ప్రస్తుతం యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో ఈ ఐఐటీ బాబా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విషయం తెలిసిందే. ఐఐటీ బాబా అభయ్ సింగ్‌ది హర్యానా రాష్ట్రం. శాస్త్ర, సాంకేతిక జీవితాన్ని వదిలేసి ఆయన.. ఆధ్యాత్మిక లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఈయన్ను ఇంజినీర్ బాబా అని కూడా పిలుస్తారు. ఐఐటీ బాబా జీవిత జర్నీ ఓ విశేషమైంది. ఫొటోగ్రాఫీ, ఆర్ట్స్ పట్ల ఫోకస్ పెట్టడానికి ముందు బాంబేలో నాలుగేళ్ల పాటు ఉన్నాడు ఆ బాబా. క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా ఓ జాబ్ కూడా సంపాదించాడు. కార్పొరేట్ కంపెనీలో కొన్నేళ్లు పనిచేశాడు. ఆ జాబ్‌ను తొందరగా వదిలేశాడు. శివుడిని ఆరాధించే ఐఐటీ బాబా.. ఇప్పుడు ఆధ్యాత్మికతను ఎంజాయ్ చేస్తున్నాడు. అభయ్ సింగ్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 29 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. మెడిటేషన్, యోగా, ప్రాచీన సూత్రాలు, ఆధ్యాత్మిక విధానాల గురించి ఇన్‌స్టాలో పోస్టు చేస్తుంటాడు. మహాకుంభ్ వాతావరణం చాలా ప్రశాంతంగా ఉందని, మనస్సుకు శాంతిని ఇచ్చిందన్నాడు.

- మహామండలేశ్వర్‌గా మమతా కులకర్ణి..

1990ల నాటి బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మమతా కులకర్ణి.. 2003 తర్వాత సినిమాల నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లిపోయారు. అయితే, ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు భారత్‌కు వచ్చిన ఆమె మహాకుంభమేళా సందర్భంగా కిన్నెర అఖాడాలో చేరి అందరినీ ఆశ్చర్యపరిచారు. తన పేరును 'మాయీ మమతానంద్ గిరి'గా మార్చుకున్నారు. మహామండలేశ్వర్‌గా నియామకం కావడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఆమె అకాడా నుంచి బహిష్కరణకు గురయ్యారు. మహామండలేశ్వర్‌గా ఆమె తీసుకున్న దీక్షను రద్దు చేశారు. పలువురు మతపెద్దలు, అఖాడాల నుంచి వస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖాడాలు వెల్లడించారు.

- డిజిటల్ స్నానం

భక్తుల రద్దీ, దూర ప్రయాణం చేయలేని వారికోసం ఓ వ్యక్తి వినూత్న ఆలోచన చేశారు. ప్రయాగ్‌రాజ్‌కు చెందినదీపక్ గోయల్ 'డిజిటల్ స్నాన్' సర్వీస్‌ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా భక్తులు సంగమంలో వర్చువల్‌గా పుణ్యస్నానం చేయొచ్చు. ఇందు కోసం వాట్సాప్ ద్వారా తమ ఫొటోలను పంపాల్సి ఉంటుంది. ఈ వర్చువల్ స్నానానికి అతడు రూ.1,100గా ధర నిర్ణయించాడు.

- భర్తకు వీడియోకాల్ చేసి.. ఫోన్‌ను గంగలో ముంచి

తన భర్త కుంభమేళాకు రాలేకపోవడంతో ఒంటరిగా వచ్చిన ఓ మహిళ.. భర్తకు డిజిటల్ పవిత్ర స్నానం చేయించింది. త్రివేణీ సంగమంలో ఘాట్ వద్ద ఆమె తన భర్తకు వీడియో కాల్ చేసి మాట్లాడింది. మాట్లాడుతూనే ఫోన్‌ను నదీజలాల్లో ముంచి తీసింది. ఆమె వింత ఆలోచనకు కుంభమేళాకు వచ్చిన జనాలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

- కండల బాబా.. ఫిదా అవుతున్న జనం

మహాకుంభ్‌కు అనేక ప్రాంతాల నుంచి రకరకాల సాధువులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ విదేశీ సాధువు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఆత్మ ప్రేమ్ గిరి మహారాజ్ అనే సాధువు అందర్నీ తన లుక్స్‌తో స్టన్ చేశారు. మస్క్యులార్ బాబా.. కండల బాబాగా ఆయన్ను అందరూ పిలుస్తున్నారు. ఏడు అడుగుల ఎత్తు ఉన్న ఆ బాబా.. కాషాయం దుస్తుల్లో చాలా స్ట్రాంగ్‌గా కనిపిస్తున్నాడు. మెడలో, చేయిల చుట్టూ రుద్రాక్షలు చుట్టి.. గంభీరమైన లుక్ ఇస్తున్నాడు. ఆధునిక యుగానికి చెందిన పరుశరాముడు అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.ఇవే కాకుండా.. ఈ 45 రోజులపాటు ఏదో ఒకట ఘటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఎన్నో వింతలతోపాటు పలు విషాదాలను కూడా ఈ కుంభమేళా మిగిల్చింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 30 మందికిపైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు. అంతేకాదు.. రైల్వే స్టేషన్లలో తొక్కిసలాట, ట్రాఫిక్ జామ్‌లు.. ఇలా ఎన్నో ఘటనలకు కుంభమేళా సందర్భంగా వార్తల్లో నిలిచాయి.

## తమిళనాడు సీఎం స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు..

### తమిళనాడు సీఎం స్టాలిన్‌కు కేటీఆర్ మద్దతు..

### డీలిమిటేషన్‌పై కీలక వ్యాఖ్యలు





సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమర్థించారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరుగుతుందన్న వ్యాఖ్యలకు మద్దతిచ్చారు. దేశానికి అత్యవసరమైనప్పుడు కుటుంబ్ర నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగదని అన్నారు. దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను పరిగణనలోకి తీసుకోకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయడం ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజంగానే నియోజకవర్గాల పునర్విభన చేయాలని భావిస్తే.. అది దేశానికి అందించే ఆర్థిక సహకారం వాటా ఆధారంగా ఉండాలని ప్రతిపాదించారు. దేశ నిర్మాణానికి తెలంగాణతో సహా దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కృషిని ఎవరూ విస్మరించలేరని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.8 శాతం మాత్రమే ఉందని.. కానీ దేశ జీడీపీలో మాత్రం 5.2 శాతం కంటే ఎక్కువ వాటా అందిస్తోందని పేర్కొన్నారు.


## యువ నాయకుడు జన్మదిన వేడుకలు






సత్య మేవ జయతే మనూర్ మనూర్ దోసపల్లి గ్రామానికి చెందిన బిరదర్ దత్తు కు గ్రామ యూవత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దత్తన్న యూవసైన్యం భారీగా జన్మదిన వేడుకలు జరిగాయి ఎల్లప్పుడూ ప్రజా సేవే జీవితం లక్ష్యం ముందుకు కష్టాలో నేనువునాను భరోసా ఇస్తూ ఎల్లప్పుడూ యూవతకు దిక్కుచూచి ఇస్తూ అనేక సేవ కార్యక్రమంలు చేస్తాడు సంక్రాతి పండుగ సమయంలో మండల స్థాయి వాలీబాల్ పొట్టి కూడా నిర్వహించడం జరిగింది రాబోయే కాలంలో మంచి నాయకుడిగా ఎదగాలి కోరుకుంటూ యూవ నాయకుడు మరియు లింగయత్ టైగర్ కు జన్మదిన శుభాకాంక్షలు

## ఇదేందయ్యా ఇది.. నేను ఎక్కడా చూడలే!



**జోగులాంబ గద్వాల// సత్యమేవ జయతే** కాంగ్రెస్ పార్టీలో చేరి నాకు తెలియకుండా నా ఫోటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో వాడుతున్నారని కేసు పెట్టిన గద్వాల ఎమ్మెల్యే

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద సుప్రీం కోర్టు అనర్హత వేటు వేసే ప్రమాదం కనిపిస్తుండటంతో చిత్ర విచిత్రమైన కామెడీలు చేస్తున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు

%దీ=వా% పార్టీలో గెలిచి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద అనర్హత వేటు వేయాలని సుప్రీం కోర్టులో కేసు వేసిన బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద సుప్రీం కోర్టు తీర్పు రాబోతున్న నేపథ్యంలో నేను %దీ=వా% పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే అయితే నా ప్రమేయం లేకుండా గుర్తు తెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలలో నా ఫోటో వాడుతున్నారని కేసు పెట్టిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**కొసమెరుపు - వృత్తి రీత్యా తాను రైతును అని ఫిర్యాదులో పేర్కొన్న గద్వాల ఎమ్మెల్యే**

### : బాలుడికి నాలుగు కాళ్లు.. సర్జరీ ద్వారా అదనపు కాళ్లను తొలగించిన ఎయిమ్స్ వైద్యులు



సత్యమేవ జయతే - న్యూ ఢిల్లీ న్యూ ఢిల్లీ : ఒక బాలుడికి పుట్టుక నుంచి నాలుగు కాళ్లు ఉన్నాయి. సాధారణ కాళ్లతోపాటు పొట్ట వద్ద మరో రెండు కాళ్లు ఉన్నాయి. దీంతో తోటి పిల్లల అవహేళనతో మధ్యలోనే చదువు మానేశాడు. చాలా ఏళ్లుగా మానసిక వేదన అనుభవించాడు. ఆ యువకుడికి ఎయిమ్స్ వైద్యులు కొత్త జీవితం ప్రసాదించారు. పొట్ట వద్ద ఉన్న అదనపు కాళ్లను అరుదైన సర్జరీ ద్వారా తొలగించారు. ఉత్తరప్రదేశ్‌లోని బలియాకు చెందిన 17 ఏళ్ల బాలుడు నాలుగు కాళ్లతో పుట్టాడు. పొట్ట భాగం వద్ద అదనంగా మరో రెండు కాళ్లు వేలాడుతున్నాయి. దీంతో చిన్నప్పటి నుంచి అవహేళనకు గురైన అతడు 8వ తరగతి నుంచి స్కూల్ మానేశాడు. శారీరక ఎదుగుదల లేకపోవడంతో మానసికంగా ఎంతో కుంగిపోయాడు. కాగా, జనవరి 28న ఢిల్లీలోని ఎయిమ్స్ అవుట్ పేషెంట్ విభాగానికి ఆ యువకుడ్ని తీసుకువచ్చారు. అతడి కడుపు వద్ద వేలాడుతున్న అదనపు కాళ్లను డాక్టర్లు పరిశీలించారు. ఆ బాలుడికి విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. అదనపు కాళ్లను తొలగించారు. వైద్యపరంగా ఒక ఘనత సాధించారు.

మరోవైపు ఇలాంటి సర్జరీ నిర్వహించడం ఎయిమ్స్‌లో తొలిసారి అని డాక్టర్ కృష్ణ తెలిపారు. రెండు అదనపు కాళ్ళు ఉండటం వల్ల ఆ యువకుడి శరీరం సరిగ్గా పెరగలేకపోయిందని తెలిపారు. దీనివల్ల ఇతర అవయవాలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు. శారీరక సమస్యలతో పాటు మానసికంగా కుంగిపోయిన ఆ యువకుడికి అరుదైన సర్జరీ ద్వారా అదనపు కాళ్లను తొలగించినట్లు వెల్లడించారు.

వైద్యపరంగా 'అసంపూర్ణ కవలలు'గా పిలిచే ఇలాంటి కేసు కోటి మందిలో ఒకరికి ఉంటుందని డాక్టర్ కృష్ణ తెలిపారు. గర్భంలోని కవలల్లో ఒకరి శరీరం అభివృద్ధి చెందకపోవడం, ఒకరి అవయవాలు మరో బిడ్డ శరీరానికి అతుక్కోవడం వల్ల ఇలా పుడతారని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా నాలుగు కాళ్లు ఉన్న వ్యక్తుల కేసులు 42 మాత్రమే నమోదయ్యాయని ఆయన వెల్లడించారు,

## సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదంఇంటిపై

## కూలిన విమానం.. 46 మంది మృతి!

సత్యమేవజయతేబితెలంగాణ

సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదం ఇంటిపై కూలిన విమానం.46 మంది మృతి ప్రమాద ఘటనలో 46 మంది మృతి.. పది మందికి పైగా తీవ్ర గాయాలు టేకాఫ్ అయిన కాసేపటికే సైనిక విమానం కుప్పకూలిపోవడంతో ప్రమాదం.....



: నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో మంగళవారం రాత్రి ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించగా ఎక్సైజ్ మహిళా ఎస్సై, ఓ మహిళా కానిస్టేబుల్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. భైంసా మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు తెల్ల కల్లు వ్యాపారులు తమకు అనుమతించిన పరిధిలో తెల్లకల్లు అమ్ముకునే విషయంలో వివాదం తలెత్తింది.

నిర్మల్ జిల్లాలోని కమోల్ గ్రామానికి చెందిన కల్లు వ్యాపారి సుభాష్ గౌడ్ ఇటీవల ఒకరు తెల్లకల్లు అమ్మకం తమకు కేటాయించిన పరిధి కాకుండా ప్యాకెట్ల రూపంలో అమ్ముతున్నారని ఫిర్యాదు చేశాడు. బాధితుడి సుభాష్ గౌడ్ హద్దులోకి ఇతరులు రాకుండా చూసుకోడానికి .మహిళా ఎస్సై దాదాపు పదివేల రూపాయల లంచం అడిగినట్లు ఫిర్యాదు దారుడు ఏసీబీకి సమాచారం అందించాడు.

దీంతో పక్కా సమాచారం అందుకున్నటువంటి ఏసీబీ సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా ఎస్సై, కానిస్టేబుల్ ని అదుపులోకి తీసుకున్నారు. కాగా నిర్మల్ లో గత ఆరు నెలల్లో 12వ ఏసీబి దాడులు కావడం గమనార్హం.

## ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి : ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్







సత్యమేవ జయతే మనూర్ సృష్టిలో ప్రతి అణువు పరమ శివుడే అని, పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంఘం శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఆయన మాజీ మంత్రి చంద్రశేఖర్ కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా అమృత పుష్కరణలో జల లింగానికి పూజలు నిర్వహించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర గర్భాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎంపీ గారికి కు ఘన స్వాగతం పలికారు. పూజారులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు.
సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ%ొ% ఆ పరమ శివుడు ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, ఆలయ ఈవో రుద్రయ్య స్వామి, సృజన్ పాటిల్, శేఖర్ పాటిల్,భాస్కర్ రెడ్డి, అశోక్,నవాజ్ రెడ్డి, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, బంటు శేఖర్, తదితరులు కలరు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య గారి సహకారంతో...

### కబడ్డీ క్రీడాకారులకు ప్రథమ బహుమతి పదివేల రూపాయల ప్రైజ్ మని అందజేసిన ఏటూరునాగారం యువజన కాంగ్రెస్ నాయకులు...







సత్యమేవ జయతే -ఏటూరు నాగారం బుధవారం ఈ రోజున ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పరిధిలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించగా నేడు గెలుపొందిన ప్రథమ విజేత క్రీడాకారులకు పదివేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య గారి సహకారంతో ప్రైజ్ మనీని గెలుపొందిన క్రీడాకారులకు ఏటూరునాగారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి లక్కీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దిరాజు కుమార్ గార్లు అందజేసినారు.

### కరీంనగర్: ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


సత్యమేవ జయతే- తెలంగాణకరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసింది. కాగా, ఈసారి గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారం ఎన్నడూ లేని విధంగా జరిగింది. అభ్యర్థుల మద్దతుగా ప్రధానపార్టీల అభ్యర్థులు గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారం చేశారు. అభ్యర్థుల భవితవ్యం మరో 5 రోజుల్లో తేలనుంది.

### ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బిగ్ ట్విస్ట్..


సత్యమేవ జయతే- తెలంగాణ ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. 166 పేజీలతో కూడిన కాగ్ రిపోర్ట్ నివేదికలను ఢిల్లీ సీఎం రేఖాగుప్తా అసెంబ్లీకి సమర్పించిన సంగతి తెలిసిందే. లిక్కర్ స్కామ్ ద్వారా రూ.2 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు రేఖాగుప్తా వెల్లడించారు. దీంతో మరోసారి కవితను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి లిక్కర్ ప్రకంపనలు మొదలయ్యాయి.

## దక్షిణ కాశీ కేతకి సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యుల వారి కుటుంబ సభ్యులు





సత్యమేవజయతేబినారాయణఖేడ్సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండల పరిధిలోని సుప్రసిద్ధ దేవాలయం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారిని శివరాత్రి సందర్భంగా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు వారి సోదరులు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకం చేసి తెలంగాణ ప్రజలపై శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి చల్లని చూపు ఉండాలని స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది తదనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వారిని ఘనంగా



శాలువాలతో సన్మానించి వారికి ఆశీస్సులు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఖేడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి,దిలీప్ రెడ్డి, ఆలయ అధికారులు, ఝరాసంఘం మండల కాంగ్రెస్ నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు

# నేటి నుంచి ఏడుపాయల జాతర..!!



సత్యమేవ జయతే- పాపన్నపేట తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దుర్గామాత సన్నిధిలో నేటినుంచి మూడు రోజుల పాటు జరిగే జానపదుల జాతరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

బుధవారం మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి జాతరను ప్రారంభిస్తారు. జాతరకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 15లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు.

జాతర మొదటి రోజు శివరాత్రి సందర్భంగా భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు చేసి దుర్గమ్మను దర్శించుకొని శివదీక్షలు చేపడతారు. సాయంత్రం దీక్షలు విరమిస్తారు. గురువారం ఎద్దుల బండ్లు తిరిగే కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతుంది. మొదట పాపన్నపేట సంస్థానాధీశుల బండి తిరగగా మిగతావి దాన్ని అనుసరిస్తాయి. ఉత్సవాల మూడో రోజు శుక్రవారం రథోత్సవం జరుగుతుంది.

హైదరాబాద్, సికింద్రాబాద్, జోగిపేట, సంగారెడ్డి వైపు నుంచి వచ్చే భక్తులు నర్సాపూర్ మీదుగా పోతన్‌శెట్టిపల్లి నుంచి నూతన బ్రిడ్జిల మీదుగా ఏడుపాయలకు చేరుకోవాలి. మెదక్ వైపు నుంచి వచ్చేవారు ఇదే మార్గం గుండా వెళ్లాల్సి ఉంటుంది. జహీరాబాద్, బీదర్, నారాయణఖేడ్ వైపు నుంచి వచ్చే భక్తులు బొడ్మట్‌పల్లి మీదుగా నాగసాన్‌పల్లి కమాన్ నుంచి ఏడుపాయలకు చేరుకోవాలి. హైదరాబాద్, నర్సాపూర్, జోగిపేట వైపు నుంచి వచ్చే భక్తులు తమ వాహనాలను రెండో బ్రిడ్జి వద్ద పార్కింగ్ చేసి జాతరకు వెళ్లాల్సి ఉంటుంది. నారాయణఖేడ్ వైపు నుంచి వచ్చే వారు చెలిమెల కుంట వద్ద పార్కు చేయాల్సి ఉంటుంది.

## 36 సార్లు ఢిల్లీకి.. 3 రూపాయలు తేలేదు - కేటీఆర్



సత్యమేవ జయతే- తెలంగాణ 36 సార్లు ఢిల్లీకి పోయినా మూడు రూపాయలు తీసుకురాలేదని సీఎం రేవంత్పై కేటీఆర్ ఫైరయ్యారు.ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకుంటే ఎన్నికల ప్రచారంలో మునిగితేలారని దుయ్యబట్టారు.96 గంటలు దాటినా ముందడుగు వేయడం లేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్లు, శ్రీశైలం అగ్నిప్రమాదంపై కారుకూతలు కూసిన మేధావులు ఎస్ ఎల్ బి సి విషయంలో మాత్రం నోరెత్తడం లేదని విమర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు.

### ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి.



సత్యమేవ జయతే -మెదక్ెదక్-కరీంనగర్-నిజామాబాద్- అదిలాబాద్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పరిశీలకులు బెన్హర్ మహేష్ కుమార్ దత్త ఎక్కా ను సిద్దిపేట హరిత మినర్వా హోటల్ లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి జిల్లాలో శాసనమండలి ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి.
ఈ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాసనమండలి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని శాసనమండలి ఎన్నికల పరిశీలకులు జిల్లా కలెక్టర్ కు సూచించారు.

### వికారాబాద్ జిల్లా మర్పల్లి కోట మర్పల్లి కేసును ఛేదించిన పోలీసులు




సత్యమేవ జయతే- మర్పల్లిగ్రామానికి చెందిన ముగ్గురు దొంగతనం కోసం వెళ్లి ఆపై హత్య చేసినట్లుగా గుర్తించిన పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపుఏ1పై గతంలో అమ్మను చంపిన కేసు వివరాలు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్

### నేను అరెస్ట్ కాలేదు: పైలెట్ రోహిత్ రెడ్డి




సత్యమేవ జయతే- తెలంగాణ తనను దుబాయిలో అరెస్ట్ చేశారని ప్రచారం జరుగుతోందని, అందులో ఏ మాత్రం వాస్తవం లేదని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు. 'నేను, నా ఇంట్లో హైదారాబాద్ మణికొండలో ఉన్నాను. తప్పుడు ప్రచారం నమ్మకండి. ప్రజలందరికీ శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు. నా తాండూర్ ప్రజలకు శివరాత్రి పండుగ శుభాకాంక్షలు' అని రోహిత్ రెడ్డి ఓ వీడియో విడుదల చేశారు.

## తమిళనాడులో శివరాత్రి వేడుకలకు హాజరైన అమిత్ షా ......



సత్యమేవ జయతే/ కోయంబత్తూరుతమిళనాడు కొయంబత్తూరులోని ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే శివరాత్రి వేడుకలకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. 'శివుడిని పూజనీయుడే కాదు.. ఉనికి ప్రాథమిక సారాంశం. భక్తి, నమ్మకాల కలయికే మహా శివరాత్రి. నన్ను ఇక్కడికి ఆహ్వానించిన సద్గురుకు ధన్యవాదాలు' అని చెప్పుకొచ్చారు



సత్యమేవ జయతే -మేడ్చల్ - మల్కాజ్గిరి
మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్ట శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామి కి తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,సునీతమ్మ దంపతులు.వేద బ్రాహ్మణ మంత్రోచ్ఛారణ మధ్య స్వామిని దర్శించుకుని అధికారికంగా కళ్యాణోత్సవపట్టు వస్త్రాలు, అక్షింతలు సమర్పించిన మహేందర్ రెడ్డి.
శ్రావణ నక్షత్ర యుక్త తుల లగ్నమందు సాగిన శ్రీ భవాని శివ దుర్గా సమేత రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులు.కార్యక్రమం లో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డి.

# పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహపూర్వకంగా నిర్వహించబడ్డాయి.










సత్యమేవ జయతే- పటాన్చెరువు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణాల్లో గల శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రహోమాలు, శివనామస్మరణతో భక్తులు భక్తిపారవశ్యంతో పాల్గొన్నారు. ఈ మహోత్సవాల్లో యువ నాయకుడు పృథ్వీరాజ్ గారు పాల్గొని, భక్తులకూ, యువతకూ ప్రేరణనిచ్చారు. ఆయన మహాశివరాత్రి సందర్భంగా యువతను క్రీడా మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహించారు.లి

1. ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ. పటాన్‌చెరు పట్టణంలోని శివాలయాల్లో భక్తులకు పండ్లు, ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.లి
2. శివరాత్రి జాగరణ - బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ (సీజన్-1)

మహాశివరాత్రి జాగరణను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు, పటాన్‌చెరు పట్టణంలో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడింది. యువత క్రీడల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం వంటి అంశాలపై పృథ్వీరాజ్ గారు దృష్టి సారించారు.
3. భరతనాట్య ప్రదర్శన %ు% చిన్నారులకు జ్ఞాపికల ప్రదానం.

ప్రభుమందిర్ త్రిశూల్ యువసేన ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తుంబుర నాట్య మండలి ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శించారు. పృథ్వీరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, భరతనాట్యం ప్రదర్శించిన చిన్నారులను అభినందిస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుమార్ యాదవ్ గారు, సింధు ఆదర్శ రెడ్డి గారు పాల్గొన్నారు.4. ముత్తంగి గ్రామంలో క్రీడా పోటీలు - క్రికెట్ %ు% వాలీబాల్ టోర్నమెంట్లు.
రాహుల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్, సురేష్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడ్డాయి. ఈ పోటీలను పృథ్వీరాజ్ గారు ప్రారంభించి, యువతను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, క్రీడా పోటీలు యువతలో సహనాన్ని, టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయి అని ఆయన అన్నారు.
5. కృష్ణారెడ్డిపేట శివాలయ జాతర మహోత్సవం.
పృథ్వీరాజ్ గారు ఈ మహోత్సవానికి హాజరై భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనను సత్కరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.శివరాత్రి అనేది ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజ సేవ, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఓ మంచి అవకాశం. భక్తి, సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవడం కూడా ముఖ్యమైనది. క్రీడలు మన శారీరక, మానసిక వికాసానికి సహాయపడతాయి. అందుకే మహాశివరాత్రి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహించాము అని పృథ్వీ రాజు గారు అన్నారు.పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహపూర్వకంగా నిర్వహించబడ్డాయి.

సత్యమేవ జయతే- పటాన్చెరువు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణాల్లో గల శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రహోమాలు, శివనామస్మరణతో భక్తులు భక్తిపారవశ్యంతో పాల్గొన్నారు. ఈ మహోత్సవాల్లో యువ నాయకుడు పృథ్వీరాజ్ గారు పాల్గొని, భక్తులకూ, యువతకూ ప్రేరణనిచ్చారు. ఆయన మహాశివరాత్రి సందర్భంగా యువతను క్రీడా మరియు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహించారు.లి

1. ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ. పటాన్‌చెరు పట్టణంలోని శివాలయాల్లో భక్తులకు పండ్లు, ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.లి
2. శివరాత్రి జాగరణ - బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ (సీజన్-1)
మహాశివరాత్రి జాగరణను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు, పటాన్‌చెరు పట్టణంలో బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడింది. యువత క్రీడల ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడం, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం వంటి అంశాలపై పృథ్వీరాజ్ గారు దృష్టి సారించారు.
3. భరతనాట్య ప్రదర్శన %ు% చిన్నారులకు జ్ఞాపికల ప్రదానం.
ప్రభుమందిర్ త్రిశూల్ యువసేన ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తుంబుర నాట్య మండలి ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శించారు. పృథ్వీరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, భరతనాట్యం ప్రదర్శించిన చిన్నారులను అభినందిస్తూ వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుమార్ యాదవ్ గారు, సింధు ఆదర్శ రెడ్డి గారు పాల్గొన్నారు.

4. ముత్తంగి గ్రామంలో క్రీడా పోటీలు - క్రికెట్ %ు% వాలీబాల్ టోర్నమెంట్లు.

రాహుల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్, సురేష్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడ్డాయి. ఈ పోటీలను పృథ్వీరాజ్ గారు ప్రారంభించి, యువతను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, క్రీడా పోటీలు యువతలో సహనాన్ని, టీమ్ స్పిరిట్‌ను పెంచుతాయి అని ఆయన అన్నారు.
5. కృష్ణారెడ్డిపేట శివాలయ జాతర మహోత్సవం.

పృథ్వీరాజ్ గారు ఈ మహోత్సవానికి హాజరై భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనను సత్కరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

శివరాత్రి అనేది ఆధ్యాత్మికతకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజ సేవ, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఓ మంచి అవకాశం. భక్తి, సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవడం కూడా ముఖ్యమైనది. క్రీడలు మన శారీరక, మానసిక వికాసానికి సహాయపడతాయి. అందుకే మహాశివరాత్రి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి యువతను ప్రోత్సహించాము అని పృథ్వీ రాజు గారు అన్నారు.

# మూలధన లాభాలపైనే ఆశలన్నీ.. మినహాయింపు లభించేనా?

మూలధన లాభాలపైనే ఆశలన్నీ.. మినహాయింపు లభించేనా?
భారతదేశంలోని పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిన విషయంలో తెలిసిందే. అయితే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2025 బడ్జెట్ ప్రసంగంలో మూలధన లాభాలు వంటి ప్రత్యేక రేటు ఆదాయం తప్ప" వార్షిక ఆదాయంపై రూ. 12 లక్షల వరకు ఎలాంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటించారు. అయితే పన్ను చెల్లింపుదారుల్లో మూలధన లాభాలు వారి పన్ను సామర్థ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో? తెలియక గందరగోళానికి గురవుతున్నారు.%రూ. 13 లక్షల వార్షిక జీతంలో రూ. 1 లక్ష మూలధన లాభాలైతే అది వారిని రూ. 12 లక్షల పన్ను రాయితీకీ అర్హులుగా చేస్తుందా ? అనే అనుమానం అందిరికీ ఉంది. సీబీడీటీ 'ఆర్థిక బిల్లు-2025కు సంబంధించిన ముఖ్యాంశాలను విడుదల చేసింది. సాధారణంగా సెక్షన్ 87ఏ రాయితీని లెక్కించడం నుంచి మూలధన లాభాలను మినహాయించాలని వివరిస్తుంది. సీబీడీటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం వ్యక్తులు సెక్షన్ 115 బీఏసీకు సంబంధించిన కొత్త పన్ను విధానాన్ని ఎంచుకుంటే ప్రత్యేక రేట్ల వద్ద పన్ను విధించదగిన ఆదాయాలు (ఉదాహరణకు, సెక్షన్ 111ఏ, సెక్షన్ 112 కింద పన్ను విధించదగిన మూలధన లాభాలు మొదలైనవి) సెక్షన్ 87ఏ రిబేటును లెక్కించకుండా మినహాయించాలని ప్రతిపాదిస్తున్నారు. ఉదాహరణకు మీరు ఒక సంవత్సరంలో రూ. 13 లక్షలు సంపాదిస్తే, అందులో రూ. లక్ష మూలధన లాభాలతో సహా, ఈ రూ. 1 లక్ష రూ. 13 లక్షల నుంచి మినహాయిస్తారు. మీరు రూ. 12 లక్షల పరిమితిలోపు వచ్చే 87ఏ కింద ఆదాయపు పన్ను రాయితీకి అర్హులు అవుతారు.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2025 బడ్జెట్ సందర్భంగా కొత్త విధానంలో రూ. 12 లక్షల ఆదాయం (అంటే మూలధన లాభాలు వంటి ప్రత్యేక రేటు ఆదాయం కాకుండా నెలకు సగటున రూ. 1 లక్ష ఆదాయం) వరకు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. రూ. 75,000 ప్రామాణిక మినహాయింపు కారణంగా జీతం పొందే పన్ను చెల్లింపుదారులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షలుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ మీ పెట్టుబడిని విక్రయించి దానిపై లాభం పొందినప్పుడు మూలధన లాభాలు వస్తాయి. ఉదాహరణకు, మీరు ఒక కంపెనీ షేర్లను రూ.




1 లక్షకు కొనుగోలు చేసి ఇప్పుడు దానిని రూ. 1.20 లక్షలకు అమ్మితే మీకు అదనంగా వచ్చిన రూ. 20,000 మూలధన లాభాలుగా పరిగణిస్తరు. కాలపరిమితి ఆధారంగా మూలధన లాభాలు రెండు రకాలుగా ఉంటాయి. స్వల్పకాలిక మూలధన లాభాలు, దీర్ఘకాలిక మూలధన లాభాలు అని రెండు రకాలు ఉంటాయి.
లిస్టెడ్ కాని షేర్లకు దీర్ఘకాలిక ఆస్తులుగా అర్హత పొందడానికి హోల్డింగ్ వ్యవధి 24 నెలలుగా ఉంటుంది. లిస్టెడ్ షేర్లకు ఇది 12 నెలలుగా ఉంటుంది. ఈ పరిమితుల కంటే తక్కువ లాభాలను ఎస్టీసీజీగా పరిగణిస్తారు. ఈక్విటీ షేర్లు లేదా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ యూనిట్లను కొనుగోలు చేసిన 12 నెలల్లోపు విక్రయించినప్పుడు స్వల్పకాలిక మూలధన లాభాలు (ఎస్టీసీజీ)గా వర్తిస్తాయి. గతంలో 15 శాతం పన్ను విధించిన బడ్జెట్ 2024లో ఎస్టీసీజీ పన్ను రేటును 20 శాతానికి పెంచారు.

# ఏం తెలివి తల్లి.. వీడియో కాల్‌తో భర్తకు కుంభమేళాలో పుణ్య స్నానం చేయించిన మహిళ



సత్యమేవ జయతే- ప్రయాగ్ రాజ్
ఆధునిక యుగంలో ఏం చేయాలన్న ఆన్‌లైన్‌లోనే. చివరికి ప్రేమలు, పెళ్లిళ్లు, పార్టీలు, లోన్లు, లీగల్, జాతకాలు ఇలా అన్నీ ఆన్‌లైన్‌లోనే కానిచ్చేస్తున్నారు.

ఇదంతా అందరికీ తెలసిందే కానీ, తాజాగా ఆన్‌లైన్‌లోనే కుంభమేళాలో పవిత్రస్నానం చేయొచ్చని నిరూపించిందో మహిళ. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లిన ఒక మహిళ కుంభామేళాకు రాకుండా ఇంటివద్దనే ఉన్న తన భర్తకు ఆన్‌లైన్ వేదికగా పుణ్యస్నానం చేయించింది.

తన ఫోన్ నుంచి భర్తకు వీడియో కాల్ చేసిన ఆ మహిళా..అలాగే తీసుకెళ్లి ఫోన్‌ను గంగ, యమున, సవస్వతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో ముంచింది. అంతేకాదు ఏకంగా మూడుసార్లు నీళ్లల్లో ముంచి పవిత్రస్నానం కానిచ్చేసింది. ఈ వీడియో చూసినవారంతా ఏం తెలివితల్లి నీది ఇలా కూడా స్నానాలు చేయొచ్చని నిన్ను చూశాకే తెలిసిందంటూ కామెంట్లు చేస్తున్నారు.

ఇప్పటి వరకు కుంభమేళాకు సంబంధించి అనేక వీడియోలు నెట్టింట వైరల్ కాగా.. తాజాగా మరో వీడియో వైరల్ అయింది. ఇటీవలే ఓ వ్యక్తి 1100 రూపాయలు తనకు పంపిస్తే.. భక్తులకు పుణ్యస్నానాలు చేయిస్తానంటూ చెప్పాడు. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా భక్తులు వారి ఫొటోలు పంపిస్తే.. వాటిని ప్రింట్ తీసి త్రివేణీ సంగమంలో ముంచి స్నానం చేయిస్తానని వివరించాడు.ఇలా చేయడం వల్ల కూడా సదరు భక్తుల పాపాలు తొలగిపోయి పుణ్యం లభిస్తుందని చెప్పాడు.

దీన్ని గుర్తించిన కొందరు అది నిజమేననుకుని తమ వెంట రాని కుటుంబ సభ్యుల ఫొటోలను నీళ్లలో ముంచుతూ కనిపించారు. మరికొందరు అయితే తమ కుటుంబ సభ్యుల పేర్లను చెబుతూ గంగలో మునిగారు. అయితే తాజాగా ఓ మహిళ ఏకంగా భర్తకు వర్చువల్ స్నానాన్నే చేయించింది. కుంభమేళాకు వెళ్లి.. అక్కడి నుంచే తన భర్తకు వీడియో కాల్ చేసింది. ఆ తర్వాత ఫోన్‌ను మూడుసార్లు నీటిలో ముంచి తీస్తూ స్నానం పూర్తయిందని చెప్పింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతుంది.

# 108 ఈఎంటి ఆకస్మిక మరణంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం ,



సత్యమేవ జయతే- సంగారెడ్డి సంగారెడ్డి108 పుల్కల్ అంబులెన్స్ నందు విధులు నిర్వహించిన ఈఎంటి నవీన్ ఇటీవల ఆకస్మికంగా మరణించడం జరిగింది. వీరి యొక్క కుటుంబానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి జీవీకే ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ సిబ్బంది మహబూబ్నగర్ కరీంనగర్ నిజాంబాద్ వికారాబాద్ రంగారెడ్డి సంగారెడ్డి 108 ఉద్యోగులు 50,100ఆర్థిక సాయం అందించారు,ఈ ఆర్థిక సహాయాన్ని ఈఎంటి నవీన్ కుటుంబానికి గురువారం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పైలెట్లు జగన్, కృష్ణారెడ్డి,దేవగౌడ్, సాయి , ఎఎఫ్యి అనిల్ , ఎఫ్ ఎస్ హెచ్ గోపాల్, ఈఎంటి విజయ్ కుమార్,102 పైలెట్లు ప్రవీణ్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# మీరు హెూమ్ లోన్ తీసుకుంటున్నారా? తక్కువ వడ్డీకి రుణాలు అందించే బ్యాంకులు!

%ఎశీఎవ రాశ్రీుఅ%: మీరు గృహ రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే మీకు మంచి అవకాశం ఉంది. అనేక బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తున్నాయి. వీటిలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ ఉన్నాయి. ఈ బ్యాంకులు %ాదీ×% కంటే చౌకైన గృహ రుణాలను అందిస్తున్నాయి..
మీరు లోన్ మీద ఇల్లు కొనాలని ప్లాన్ చేస్తుంటే మీకో శుభవార్త ఉంది. దేశంలోని 5 నుండి 6 ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే చౌకగా గృహ రుణాలు ఇస్తున్నాయి. చౌకగా ఇల్లు కొనడానికి మీకు మంచి అవకాశం ఉంది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత ఈ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించాయి.ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గృహ రుణాలపై ఫ్లోటింగ్ రేటును 0.25 శాతం తగ్గించింది. ఇప్పుడు 8.25 శాతం వడ్డీకి గృహ రుణం ఇస్తోంది. ఎస్‌బీఐ ఈ ఫ్లోటింగ్ రేటు ప్రైవేట్ రంగ హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ ప్రారంభ రేట్ల కంటే చౌకైనది. అదే సమయంలో ప్రైవేట్ రంగంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ 8.75 శాతం వడ్డీ రేటుకు గృహ రుణాలను అందిస్తున్నాయి.స్టేట్ బ్యాంక్ కంటే తక్కువ ధరలకు గృహ రుణాలు అందిస్తున్న బ్యాంకులు చాలా ఉన్నాయి. బ్యాంకుల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. ఫిబ్రవరి 2025 నాటికి ఎస్‌బీఐ కంటే తక్కువ ధరలకు గృహ రుణాలను అందిస్తున్న బ్యాంకులు కనీసం 6 ఉన్నాయి. ఈ బ్యాంకులలో ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఉంది. ఈ బ్యాంకు 8.1 శాతం వార్షిక వడ్డీ రేటుకు గృహ రుణం అందిస్తోంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 20 సంవత్సరాలకు రూ.50 లక్షల గృహ రుణం తీసుకుంటే, నెలవారీ ఈఎంఐ రూ.42,133 అవుతుంది.అదేవిధంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 8.1 శాతం వార్షిక వడ్డీ రేటుకు గృహ రుణాలను అందిస్తోంది. ఇది కాకుండా ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ కూడా 8.15 శాతం వడ్డీ రేటుకు గృహ రుణాలు ఇస్తున్నాయి. అంటే మీరు 20 సంవత్సరాలకు రూ.50 లక్షల గృహ రుణం తీసుకుంటే, నెలవారీ ఈఎంఐ రూ.42,289 అవుతుంది.అదే సమయంలో ప్రైవేట్ రంగంలోని %ఎణఖీజ% బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, %×జ×జ×% బ్యాంక్ 8.75 శాతం వడ్డీ రేటుకు గృహ రుణాలను అందిస్తున్నాయి. ఈ రేటు ప్రకారం, మీరు 20 సంవత్సరాలకు రూ.50 లక్షల రుణం తీసుకుంటే నెలవారీ ఈఎంఐ రూ.44,185 అవుతుంది. బ్యాంక్ అందించే తుది గృహ రుణ రేటు కస్టమర్ క్రెడిట్ స్కోర్‌ను బట్టి మారుతుందని గుర్తించుకోండి.

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి



'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి.

ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కృతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది.

చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు.

సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటిని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి !

గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి.

భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి.

పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్డియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

# వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకుదంపాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానదంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళఅటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ
ఫీజు చెల్లుబడేయ్యేది కదా
నల్ల గౌను పోలీసూ?
తిప్పి తిప్పి
నువ్ వాళ్ళు చదవమన్న
తీర్పు చదివి
కళ్ళు తుడుచుకుంటే
పోయిన మా నెత్తుటి ముద్దుబిడ్డ
డానియెల్ ప్రశ్న నీకెరుకవుతుందా?
భూమిని మాటాడనివ్వు
సత్యమేదో సూరీడు
ప్రకటిస్తాడు !

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్యాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.

### సూత్రాలు ఎలా ఉన్నాయంటే?


వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి..

రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ా %'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల –నేజా – నేజ –లకోరీ –లకోరి – తేజీ -- తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి– అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు. 'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే%ా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు ఉత్వలోపం పెండిండ్లు– డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు పెండిండ్లతో పెండ్లిళ్లతో పెండ్లిండ్లలో పెండ్లిళ్లలో–అని వివరణిచ్చారు.

ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.




నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి. మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు.. మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ా% ఉదాహరణగా ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు. మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి నడాననుంచి నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత– పెందల–కడ–పెందలాడ–పెందలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట





పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది.

పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చుతున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చిబజ్జి, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!



ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే..

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలా%ాా %ఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్ కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ాా %' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను. అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లు%ాా % ఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అనుభవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.

అదే నా ఆశ సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించినఆత్మసంతృప్తి ఉండదు.



# సౌరశక్తి విజేత సూర్యుడు



మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. ఊర్యుడు మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. పెళ్లి కారణంగాఇంటర్మీడియట్ మధ్యలోనే ఆగిన చదువును కొనసాగిస్తూనే.. వ్యాపారంలో అడుగుపెట్టింది. 'బ్రైట్ సొల్యూషన్స్'తో సంప్రదాయ విద్యుత్తుకు ప్రత్యామ్నాయం చూపిస్తున్నది. ఆ సౌర వెలుగుల ప్రస్థానం ఆమె మాటల్లోనే..

నాకంటూ ఓ గుర్తింపు కావాలని.. నాదైన భవిష్యత్ ఉండాలని ఈ రంగాన్ని ఎంచుకున్నా. నాకు సోలార్ పవర్ గుర్తింపునిచ్చింది. ఒక ప్రయత్నంలో విఫలమైతే.. ఇంకో పనిలోకి మారిపోకుండా అక్కడే మళ్లీ మళ్లీ ప్రయత్నించాలి. ప్రతి ప్రయత్నంలో కొత్తపాఠం నేర్చుకుంటే తప్పక సక్సెస్ అవుతాం. అదే నా విజయ రహస్యం. ప్రతిరోజూ కొత్తగా తీర్చిదిద్దుకుంటూ నన్ను నేను మార్చుకున్నా. నేను హైదరాబాద్‌లో ఉంటూ పిల్లల చదువు, సోలార్ వ్యాపారం చూసుకుంటున్నాను. నాలాగే మా ఆయన కూడా ఊళ్లో తనకు ఇష్టమైన వ్యవసాయం చేస్తున్నారు. నా భర్త కుడుముల శేఖర్ రెడ్డి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను.

నేను వ్యవసాయ కుటుంబంలో పుట్టాను. ఇంటర్మీడియట్ పరీక్షలకు ముందే పెళ్లి పీటలెక్కాను. చదువు మధ్యలోనే ఆగిపోయింది. అత్తగారిదీ వ్యవసాయ కుటుంబమే. నాకు సేద్యం పట్ల ఆసక్తి లేదు. ఇంకా చదవాలనిపించింది. కానీ కుటుంబ బాధ్యతల వల్ల సాధ్యం కాలేదు. నా కొడుకు కొంచెం పెద్దవాడైన తర్వాత చదువు మీద ఆసక్తి పెరిగింది. డిస్టెన్స్‌లో బీఏ చేశాను. కాలేజీకి వెళ్లి ఎంఏ ఎకనామిక్స్ చదివాను. తర్వాత బీఎడ్, ఎమ్మెస్సీ సైకాలజీ కూడా పూర్తి చేశాను. నేను ఎంఏ చదివిన కళాశాలలోనే కొంతకాలం గెస్ట్ లెక్చరర్‌గా పని చేశాను.

**బడి కోసం..**

బీఎడ్ చదివాను కాబట్టి విద్యార్థికి ఎలాంటి చదువులు అవసరమో నాకు తెలుసు. కానీ, అలాంటి చదువు చెప్పే స్కూళ్లు మా కల్వకుర్తి చుట్టుపక్కల లేవు. నేను మంచి బడి కోసం వెదకడం మొదలుపెట్టాను. మొత్తానికి, హైదరాబాద్ దగ్గర్లో ఉన్న ఓ స్కూల్లో మా వాడిని చేర్పించి, హాస్టల్‌లో ఉంచాను. అలా మూడేండ్లు గడిచాయి. పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరిగితేనే మంచిగా ఉంటారని చదివాను. బిడ్డను నా చేతుల మీదుగా పెంచలేకపోతున్నందుకు బాధగా అనిపించింది. నాతోనే వాడూ ఉండాలని హైదరాబాద్ వచ్చాను. బాబు చదువు చూసుకుంటూ ఇక్కడే ఉన్నాను. ఊళ్లో ఉంటూ మా ఆయన వ్యవసాయం చేస్తున్నారు.

**భవిత వైపుగా..**

హైదరాబాద్ వచ్చేనాటికి నాకంటూ ఓ లక్ష్యం ఉంది. జ్యూట్ బ్యాగుల తయారీ లేదా సోలార్ ఎనర్జీ వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నాను. ఈ రెండిటిలో ఏదో ఒకటి నా టార్గెట్. వ్యాపారం కంటే ముందు మార్కెట్ గురించి తెలుసుకోవాలనుకున్నాను. మొదట మా అబ్బాయి చదివే స్కూల్‌లోనే ఉద్యోగంలో చేరాను. అడ్మిషన్లు చూసేదాన్ని. పేరెంట్స్‌కి, మేనేజ్‌మెంట్‌కి మధ్య కోఆర్డినేటర్‌గా వ్యవహరించేదాన్ని.

ఏడాది తర్వాత ఆ ఉద్యోగం మానేశాను. ఐటీసీలో సీఎస్‌ఆర్ విభాగంలో చేరాను. పాఠశాల పిల్లలకు స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పించడం, ఘన వ్యర్థాలను వేరు చేయడం ఎలాగో నేర్పించడం నా పనులు. కొన్నాళ్ల తర్వాత ఆ ఉద్యోగం కూడా మానేశాను. హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్టార్‌ను పూర్తిగా స్టడీ చేశాను. ఆ రోజుల్లోనే.. మా పొలం పక్కనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఆ పవర్‌ను పవర్ గ్రిడ్‌కి అమ్మేవాళ్లు. అది చూసిన తర్వాత సోలార్ పవర్ పట్ల మరింత ఆసక్తి కలిగింది. 'ఇదే నా భవిష్యత్' అని నిర్ణయించుకున్నాను.

అంత సులభం కాదు

సోలార్ విద్యుత్‌కు సంబంధించిన సాంకేతిక విషయాలు ఇంటర్నెట్‌లో తెలుసుకున్నాను. జనం అవసరాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. మార్కెట్‌లో పరిస్థితులు అధ్యయనం చేశాను. ఆ తర్వాతే 'బ్రైట్ సొల్యూషన్స్' ప్రారంభించాను. సోలార్ పవర్‌కు భవిష్యత్ ఉందని అంగీకరించేవారే కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా అవకాశం ఇచ్చేవారు కాదు. అయినా నేను ఆగిపోలేదు. మూడు నెలలు ప్రయత్నిం చాను. ఏదో ఎన్జీవో అటవీ ప్రాంతంలో ఒక భవనాన్ని నిర్మించింది. దానికి సోలార్ విద్యుత్ మేలని చెప్పాను. దీనివల్ల వైరింగ్ కష్టాలు తప్పుతాయి. ఆర్థికంగా భారం తగ్గుతుంది. కరెంటు బిల్లు ఉండదు.

కేవలం నా మాటలు నమ్మి ఆ ప్రాజెక్ట్ ఇచ్చారు. మంచి క్వాలిటీతో అనుకున్న సమయానికి సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాం. వాళ్లు చాలా సంతోషించారు. ఆ అవకాశం ఇచ్చినవాళ్లే అభిమానంతో ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సిఫారసు చేశారు. ఆ కంపెనీ నిర్మించే విల్లాలన్నిటికీ సోలార్ వాటర్ హీటర్ల ఆర్డర్ వచ్చింది. దీంతో బ్రైట్ సొల్యూషన్స్ గురించి నలుగురికీ తెలిసిపోయింది. ఇప్పుడు, అడగకుండానే ఆర్డర్లు వస్తున్నాయి. నెలకు అయిదు వేల రూపాయల కంటే ఎక్కువ విద్యుత్ బిల్లు చెల్లించే వాళ్లంతా సోలార్ ప్యానల్స్‌ను అమర్చుకుని గ్రిడ్‌తో అనుసంధానమైతే ఆర్థికంగా ఎంతోమేలు. పాఠశాలలు, హాస్పిటల్స్ విద్యుత్ ఖర్చు తగ్గించుకోవచ్చు. వ్యవసాయ భూముల్లో, సేద్యానికి పనికిరాని భూముల్లో సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి పవర్ గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ఈ కొత్త అవకాశాల వైపుగా చాలా మంది అడుగులేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల రాకతో కరెంట్ బిల్లు తగ్గించుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు.

# యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..



ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత.నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు-రాణి, అబ్బాయి-అమ్మాయి%ాా % ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.

సత్యమేవ జయతే
గురువారం 27 ఫిబ్రవరి 2025

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ 01 2సార్లు
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాన్తయే
యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ 02
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే
వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ 03
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్
వ్యాసాయా విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే 04
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః
అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే 05
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే
యస్య స్మరణమాత్రేణ జన్మసం సార బన్ధనాత్ 06
విముచ్యతే న మ స్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే
ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే
శ్రీవైశంపాయన ఉవాచ
శ్రుత్వా ధర్మా నశేషేణ పావనాని చ సర్వశః 07
యుధిష్ఠిర శ్శాంతనవం పునరే వాభ్యభాషత

**యుధిష్ఠిర ఉవాచ**

కి మేకందైవతం లోకే కింవా ప్యేకం పరాయణమ్ 08
స్తువంతః కం క మర్చంతః ప్రాప్నుయుః మానవా శ్శుభమ్
కో ధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః 09
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్

**శ్రీ భీష్మ ఉవాచ**

జగత్ ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమమ్ 10
స్తువన్ నామసహస్రేణ పురుషః సతతోత్థితః
తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్ 11
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమాన స్తమేవ చ
అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరమ్ 12
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్
బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తి వర్ధనమ్ 13
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవమ్
ఏష మే సర్వధర్మాణాం ధర్మో ధికతమో మతః 14
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవై రర్చే న్నర సదా
పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః 15
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్
పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళమ్ 16
దైవతం దేవతానాం చ భూతానాం యో వ్యయః పితా
యత స్సర్వాణి భూతాని భవంత్యాది యుగాగమే 17
యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే
తస్య లోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే 18
విష్ణో ర్నామసహస్రం మే శృణు పాపభయాపహమ్
యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః 19
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూత యే
విష్ణో ర్నామసహస్రస్య వేదవ్యాసో మహా నృషిః 20
ఛన్దో నుష్టుప్ తథా దేవో భగవాన్ దేవకీసుతః
అమృతాం శూద్భవో బీజం శక్తి ర్దేవకి నందనః 21
త్రిసామా హృదయం తస్య శాంత్యర్థే వినియుజ్యతే
విష్ణుం జిష్ణుం మహావిష్ణుం ప్రభవిష్ణుం మహేశ్వర మ్ 22
అనేకరూప దైత్యాంతం నమామి పురుషోత్తమమ్
అస్య శ్రీవిష్ణోః దివ్య సహస్రనామ స్తోత్ర మహామంత్రస్య, శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః, అనుష్టుప్ ఛన్దః, శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీమన్నారయణో దేవతా, అమృతాంశూద్భవో భానురితి బీజం, దేవకీ నందన స్స్రష్టేతి శక్తిః, ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మంత్రః, శంఖభృన్నన్దకీ చక్రీతి కీలకం, శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం, రథాంగపాణి ర క్షోభ్య ఇతి నేత్రం, త్రిసామా సామగా స్సామేతి కవచం, ఆనందం పరబ్రహ్మేతి యోనిః, ఋతుస్సుదర్శనః కాల ఇతి దిగ్బంధః, శ్రీ విశ్వ రూప ఇతి ధ్యానమ్, శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే
( కైంకర్యరూపే శ్రీ )సహస్రనామ జపే వినియోగః 23


**ధ్యానమ్**

క్షీరోదన్వత్ ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తికానాం
మాలా క్లుప్తాసనస్థః స్ఫటికమణి నిభైః మౌక్తికైః మణ్డితాఙ్గః
శుభ్రై రభ్రై రదభ్రై రుపరి విరచితై ర్ముక్తపీయూషవర్షైః :
ఆనందీ నః పునీయాత్, అరినళిన గదా శంఖపాణి ర్ముకుందః
24
భూః పాదౌ యస్యనాభిః వియదసు రనిలః చంద్రసూర్యౌచ నేత్రే
కర్ణావాశా శ్శిరోద్యౌః ముఖమపి దహనో యస్య వాస్తేయ మబ్ధిః
అంతస్థం యస్య విశ్వం సురనర ఖగగో భోగి గంధర్వ దైత్యైః
చిత్రం రంరమ్యతే, తం త్రిభువనవపుషం విష్ణుం మీశం
నమామి 25

**ఓం నమో భగవతే వాసుదేవాయ**

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్
లక్ష్మీకాన్తం కమలనయనం యోగిహృ ద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ 26
మేఘశ్యామం పీతకౌశేయవాసం శ్రీవత్సాంకం
కౌస్తుభోద్భాసితాంగమ్
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం విష్ణుం వన్దే సర్వలోకైక
నాథమ్
నమస్సమస్త భూతానాం ఆది భూతాయ భూభృతే
అనేకారూపరూపాయ విష్ణవే ప్రభ విష్ణవే 27
సశంఖచక్రం సకిరీటకుండలం సపీతవస్త్రం సరసీరు హేక్షణమ్
సహారవక్షస్థలశోభి కౌస్తుభం నమామి విష్ణుం శిరసా
చతుర్భుజమ్ 28

# గురు దేవోభవ





తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.

తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.వేదవ్యాస మహర్షి పంచమ వేదంగా లోకానికి అందించిన మహాభారతంలో గురు వైభవాన్ని ప్రకటించే ఇతివృత్తాలు ఎన్నో కనిపిస్తాయి. జగద్గురువైన శ్రీకృష్ణుడే స్వయంగా సాందీపుని దగ్గర శిష్యునిగా విద్యాభ్యాసం చేయడం, కురు కుమారులు ద్రోణాచార్యుడి శిష్యరికంలో సాటిలేని యోధులుగా తయారవ్వడం, కేవలం గురుభక్తితో ఏకలవ్యుడు సాటిలేని మేటి విలుకాడుగా ప్రసిద్ధిపొందడం%ాా% ఇవన్నీ ప్రాచుర్యం పొందిన కథలు. గురువైభవాన్ని ప్రకటించే మరో వృత్తాంతం మహాభారతం అరణ్యపర్వంలో ఉంది.

**యవక్రీతుడి వృత్తాంతం**

భరద్వాజుడు, రైభ్యుడు ఇద్దరూ సహాధ్యాయులు. ఒకే గురువు వద్ద విద్యాభ్యాసం చేసి, సకల విద్యల్లోను పాండిత్యం సంపాదించారు. తపస్సుతో ఇద్దరూ మహర్షిత్వాన్ని సాధించారు. రైభ్యుడి కుమారులు కూడా తండ్రి చూపిన మార్గంలో సద్గురువును ఆశ్రయించి, వేదవేదాంగాలు అభ్యసించి, ఉత్తమ గుణాలతో శోభిల్లుతూ, అందరి ప్రశంసలు అందుకున్నారు. భరద్వాజుని కుమారుడు యవక్రీతుడు. ఉపనయనం జరిగిన క్షణం నుంచి, యవక్రీతుడు కేవలం తపస్సు ద్వారా సకల విద్యల్లో పాండిత్యం సంపాదించాలని భావిస్తుంటాడు. గురు శుశ్రూష ద్వారా విద్యాభ్యాసం చేయాలంటే ఎంతో సమయం పడుతుంది కాబట్టి, తపస్సు ద్వారా తేలికగా జ్ఞానం పొందవచ్చని అతని ఆలోచన. రైభ్యుడి కుమారులకు సమాజంలో దక్కుతున్న ఆదరణ ఇతనిలో మరింత మాత్సర్యాన్ని కలిగిస్తుంది. దీంతో యవక్రీతుడు ఇంద్రుడి గురించి, ఘోర తపస్సు చేశాడు.

'గురూపదేశం లేని విద్య మాత్సర్యాన్ని, అహంకారాన్ని పెంచుతుందని, ఈ ప్రయత్నం విడిచిపెట్టమని' వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ఇంద్రుడు యవక్రీతుడికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తాడు. అయినా, అతను పట్టు విడిచిపెట్టడు. దీంతో, చేసేదిలేక ఇంద్రుడు యవక్రీతుడికి వేదాలను భాసింపజేస్తాడు. అహంకారం తగదంటూ భరద్వాజుడు యవక్రీతుడికి ఎన్నో జాగ్రత్తలు చెబుతాడు. కానీ, వర గర్వంతో విర్రవీగుతున్న యవక్రీతుడు రైభ్యుని ఆశ్రమంలోకి ప్రవేశించి, మహర్షి కోడలిని చెరబట్టే ప్రయత్నం చేస్తాడు. దీంతో కోపించిన రైభ్యుడు యవక్రీతుడిని వధిస్తాడు. కొంతకాలం తర్వాత రైభ్యుని రెండో కుమారుడు దయతలచి, తన తపశ్శక్తితో యవక్రీతుడిని పునర్జీవితుణ్ని చేస్తాడు.

తన విద్యలు ఎందుకు నిష్ప్రయోజనం అయ్యాయని యవక్రీతుడు దేవతల్ని ప్రశ్నిస్తాడు. 'గురుముఖంగా నేర్చుకోకపోవటం వల్లే నీ విద్యలు ఫలించలేద'ని దేవతలు స్పష్టం చేస్తారు. ఇదీ గురువైభవం. ఈ భావాన్నే ప్రకటిస్తూ శ్రీనాథ మహాకవి 'గురువు నేర్పని విద్య గుడ్డివిద్య' అన్నాడు. మహాకవి కాళిదాసు 'శుశ్రూష స్వగురూన్' అంటూ 'గురు శుశ్రూష ద్వారానే విద్యలు నేర్చుకోవాల'ని చెప్పాడు.

**దీపకుడి గురుభక్తి**

కేవలం నిశ్చలమైన గురుభక్తితో శ్రీమన్నారాయణుని సాక్షాత్కారం పొందిన శిష్యలోక చక్రవర్తి దీపకుడు. వేదధర్ముడనే గురువు దగ్గర దీపకుడు విద్యాభ్యాసం చేస్తుంటాడు. వినయంతో, సకల శుభ లక్షణాలతో గురువుకు అత్యంత ప్రీతిపాత్రుడవుతాడు. ఒకరోజు వేదధర్ముడు దీపకుడిని పిలిచి 'దీపకా! పూర్వజన్మలో నేను చేసిన రెండు పాపాలను పోగొట్టుకోవడానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు కాశీ క్షేత్రానికి వెళ్లాలి. ఆ పాపాలను ఆవహింపజేసుకున్నప్పుడు నా స్వభావం పూర్తిగా మారిపోతుంది. అత్యంత కఠినుడిగా మారిపోతాను. కుష్ఠు రోగం వస్తుంది. జుగుప్స కలిగించే రూపంతోపాటు అంధత్వం కూడా వస్తుంది' అంటాడు.

దీపకుడు 'మహానుభావా! ఆ సమయంలో తమకు సేవ చేసుకునే భాగ్యం నాకు అనుగ్రహించండి' అని గురువును వేడుకుంటాడు. ఇద్దరూ కలిసి కాశీ క్షేత్రానికి చేరుకుంటారు. వేదధర్ముడు పాపాలను ఆవహింపజేసుకుంటాడు.

అతిభయంకరమైన రూపం, కఠిన స్వభావం అతనికి సంప్రాప్తిస్తాయి. అన్నిటినీ తట్టుకుంటూ గురుసేవ చేస్తుంటాడు దీపకుడు. ఆ శిష్యుడు చేస్తున్న అనితర సాధ్యమైన గురుసేవకు మహదానందం పొందిన కాశీ విశ్వనాథుడు దీపకుడికి ప్రత్యక్షమై వరం కోరుకోమని అడుగుతాడు. ఆ సమయంలో నిద్రిస్తున్న గురువుకు పాదసేవ చేస్తుంటాడు దీపకుడు. 'తనకేమీ తెలియదని, గురువుగారు నిద్ర నుంచి మేల్కొనగానే, వారిని అడిగి చెబుతాన'ని విశ్వనాథుడికి బదులిస్తాడు.

వేదధర్ముడు నిద్ర నుంచి మేల్కొనగానే జరిగిందంతా వివరిస్తాడు దీపకుడు. 'మీ పాపాలు పోగొట్టమని విశ్వనాథుడిని అడుగుతానని, అందుకు అనుమతించమ'ని అభ్యర్థిస్తాడు. ఇందుకు వేదధర్ముడు ఒప్పుకోడు. ఎవరి పాపాలు వారే అనుభవించాలని, అప్పుడే పూర్తిగా కర్మఫలితం నశిస్తుందంటాడు. మర్నాడు దీపకుడు శివుడి సన్నిధికి వెళ్తాడు. కానీ, ఏ వరం కోరుకోడు. నిశ్చలంగా దైవాన్ని చూస్తూ నిల్చుంటాడు. దీపకుడి ఉన్నతమైన సాధనను మెచ్చుకున్న విశ్వనాథుడు, శ్రీమన్నారాయణుడి దగ్గరికి వెళ్లి, దీపకుని వృత్తాంతం చెబుతాడు. హరిహరులిద్దరూ దీపకుడికి ప్రత్యక్షమవుతారు.

'నారాయణా! మిమ్మల్ని నేనెప్పుడూ దర్శించలేదు. కనీసం స్మరించలేదు కూడా. నాకు ఎందుకు ప్రత్యక్షమయ్యార'ని దీపకుడు విష్ణుమూర్తిని ప్రశ్నిస్తాడు. అందుకు నారాయణుడు 'దీపకా! నీవు అచంచలమైన భక్తితో గురుసేవ చేస్తున్నావు. గురువు త్రిమూర్తి స్వరూపుడు. కాబట్టి, నన్ను అర్చించినట్టే. ఏం వరం కావాలో కోరుకో' అని స్వామి దీపకుడిని అడుగుతాడు. 'స్వామీ! ఎన్నటికీ తరగని అచంచలమైన గురుభక్తి నాకు ప్రసాదించమ'ని దీపకుడు నారాయణుడిని వేడుకుంటాడు. అతని గురుభక్తికి మెచ్చిన నారాయణుడు అనేక వరాలు అనుగ్రహిస్తాడు. నిశ్చలమైన గురుభక్తితో తనతోపాటు తన గురువును కూడా తరింపజేసిన ఘనతను దీపకుడు సాధించాడు. గురువైభవానికి అసలైన నిదర్శనం ఇది.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ాా% సమ తామూర్తి%ాా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ాా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్యు నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది. కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు–

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభుః, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ాా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం





సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేంద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

**తీర్థం ఇలా తీసుకోవాలి**


ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

**తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు**

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.







# నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతి!

భారతీయులు నేపాల్ వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. కేవలం పాస్ పోర్టు ఉంటే చాలు. హైదరాబాద్ నుంచి నేపాల్ రాజధాని కాట్మండుకు విమానంలో వెళ్లాలంటే టికెట్ ధరలు రూ. 10,000 నుంచి ఉన్నాయి. మూడు నెలల ముందు అయితే రూ. 6,000 లభించే అవకాశం ఉంటుంది. బెంగళూరు, చెన్నై నగరాల నుంచి కూడా ఇంచుమించు ఇవే ధరలు ఉన్నాయి. నేపాల్ పొరుగునే ఉన్న దేశం కనుక రోడ్డు, రైలు మార్గం ద్వారానూ నేపాల్ సరిహద్దుకు చేరుకుని పర్యటన ప్రారంభించవచ్చు. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ వరకు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. రైలు చార్జీ స్లీపర్ లో వెళ్లేందుకు సుమారు 500 రూపాయలుగా ఉంది. (ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని గమనించగలరు.) గోరఖ్ పూర్ లో దిగి కారు లేదా జీప్ లేదా బస్సులో నేపాల్ సరిహద్దు ప్రాంతమైన సునౌలి వరకు వెళ్లాలి. ఇందుకు సుమారు 3 గంటల సమయం పడుతుంది.

సరిహద్దు దాటి నేపాల్ లోకి ప్రవేశించిన తర్వాత తిరిగి జీపు మాట్లాడుకుని కాట్మండు చేరుకోవచ్చు. బస్సులు కూడా అందుబాటులో ఉంటాయి. బస్సులో ప్రయాణానికి 9 నుంచి 12 గంటల సమయం పడుతుంది. చార్జీ 150 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఉంటుంది. వారణాసి నుంచి కూడా వెళ్లవచ్చు. రైల్లో వారణాసి చేరుకుంటే... అక్కడి నుంచి తిరిగి సునౌలికి చేరుకోవాలి. అక్కడి నుంచి నేపాల్ లోకి ప్రవేశించి కాట్మండుకు వెళ్లవచ్చు.

**ధరలు తక్కువే**

నేపాలీ రూపీ విలువ భారతీయ కరెన్సీతో పోలిస్తే 62 పైసలతో సమానం. ఒక రోజు విడిదికి 400 రూపాయల స్థాయి నుంచి హొటల్స్ ఉన్నాయి. మంచి హొటల్లో బస చేయాలంటే 800 రూపాయల వ్యయం చేయాల్సి ఉంటుంది. నేపాల్లో ఖాట్మండు మినహా మిగిలిన ప్రాంతాల్లో 500 రూపాయల నోట్లు మార్పిడి చాలా కష్టం. పర్యటనకు ఖర్చయ్యే మొత్తాన్ని నేపాలీ రూపాయల్లోకి మార్చుకోవాలి. అందులోనూ 10, 20, 50 రూపాయల నోట్ల రూపంలోనే దగ్గర ఉంచుకోవడం నయం. బస్సుల్లో నిలబడేందుకు కూడా చోటు ఉండదు కనుక ట్యాక్సీలను మాట్లాడుకోక తప్పదు. ట్యాక్సీల్లో ప్రారంభ చార్జీ 200 నేపాలీ రూపాయలు ఉంటుంది. ఆ తర్వాత ప్రతి కిలోమీటర్ కు 45 రూపాయలు వసూలు చేస్తారు. ఒక రోజు పర్యటనకు గాను సుమారు 2 వేల నుంచి రెండున్నర వేల రూపాయల ఖర్చు అవుతుందని ఒక అంచనా. భోజనం ధర సుమారు 150 రూపాయలు. వాటర్ బాటిల్ 30 రూపాయలు.

**టూర్ ప్యాకేజీలు**

థామస్ కుక్ నాలుగు రోజుల కాట్మండు పర్యటన ప్యాకేజీని 15 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను, విమానయానం, అల్పాహారం, హొటల్లో బస, సైట్ సీయింగ్ సదుపాయాలు కల్పిస్తారు. యాత్రా సంస్థ డార్జిలింగ్ నేపాల్ పేరుతో ఏడు రోజుల టూర్ ప్యాక్ ను 37 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను విమానం లేదా రైలు ప్రయాణ చార్జీలను పర్యాటకులు స్వయంగా భరించాల్సి ఉంటుంది. విమానాశ్రయం నుంచి తీసుకెళ్లి హొటల్లో బస, సందర్శక క్షేత్రాలను చూపించడం, బ్రేక్ ఫాస్ట్, డిన్నర్ వసతులకే ప్యాకేజీ పరిమితం. కాట్మండులో మూడు రాత్రులు, ఫొఖారాలో రెండు, చిత్వాన్ లో ఒక రాత్రి విడిది ఉంటుంది.

**నేపాల్లో చూడాల్సినవి...**

పరమశివుడు స్వయంభువుగా కొలువైన ఉన్నదే పశుపతినాథ్ దేవాలయం. కాట్మాండులో బాగ్మతీ నదీ తీరంలో ఉన్న ఈ ఆలయంలోకి హిందువులకు మాత్రమే ప్రవేశం. సీతాదేవి జన్మస్థానంగా చెప్పబడే జానక్ పూర్ సందర్శన కూడా పర్యటనలో భాగం చేసుకోవాలి. దీనికి మిథిలానగరమనే పేరు కూడా ఉంది.

జనకమహారాజుకు సీతాదేవి భూమిలో ఓ పెట్టెలో లభించినది ఇక్కడేనన్నది ఓ నమ్మకం. గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు (జైన మతస్థుల చివరి తీర్థంకరుడు), కూడా జానక్ పూర్ లో నివసించినట్టు చరిత్ర. ఇక్కడి రాజప్రాసాదంలో జానకీదేవి మందిరాన్ని కూడా చూడవచ్చు.


ఫెవా తాల్ సరస్సు పక్కనే ఉన్న ఫొఖారా పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. నాటు పడవలో విహరిస్తూ అన్నపూర్ణ పర్వత శిఖరాల అందాలను చూడడం వాహ్వా అనిపిస్తుంది. కాట్మాండ్ కు సమీపంలోని నాగర్ కోట్ కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతం. వేడిగా, తియ్యగా, మసాలాతో కూడిన చియా పానీయాన్ని ఒక్కసారైనా రుచిచూడాల్సిందే. ఇది నేపాల్ జాతీయ పానీయం.

ఎవరెస్ట్ (8,848 మీటర్లు), కాంచన్ జంగ (8,586 మీటర్లు), లోట్సే (8,516 మీటర్లు), మకాలు (8,485 మీటర్లు), చోఓయు(8,201 మీటర్లు), దౌలగిరి (8,167 మీటర్లు), మనస్లు (8,163), అన్నపూర్ణ (8,109 మీటర్లు) వంటి అత్యంత ఎత్తయిన పర్వత శిఖరాలు ఇక్కడ ఉన్నాయి. వీటిని చూసి వచ్చేందుకు అనువుగా రవాణా వసతులు కూడా ఉన్నాయి.

10 రోజుల అన్నపూర్ణ శాంక్చురీ ట్రెక్ ఇక్కడ పాప్యులర్. సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో, మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఇక్కడ ట్రెకింగ్ కు అనుకూలం. ట్రెక్కింగ్ అంటే దూరంగా జరిగే వారు కూడా ఒకసారి నాగర్ కోట్ ను సందర్శిస్తే పర్వతారోహణ చేయాలని ఉబలాటపడతారు. అలాగే, నేపాలీ రాజ కుటుంబం లోగడ నివసించిన దర్బార్ స్క్వేర్ ప్రస్తుతం సందర్శకులకు అందుబాటులో ఉంది. 2008 వరకు నేపాల్ రాచరిక పాలనలో ఉంది. నారాయణ్ హితి ప్యాలస్ దీనికి కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం ఇది మ్యూజియంగా సందర్శకులకు కనువిందు చేస్తోంది. తెల్లటి వర్ణంలో ఉండే బౌద్ధనాథ్ స్థూపం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాకెక్కింది. దీనితోపాటు స్వయంభునాథ్ స్తూపం బౌద్ధులకు సంబంధించి ప్రముఖ ప్రదేశంగా ఉంది. స్వయంబునాథ్ స్థూపాన్ని 20 కిలోల బంగారం తొడుగుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కాట్మండుకు పది కిలోమీటర్ల దూరంలో భక్తపూర్ ఉంది. 1702 కాలం నాటి పొడవైన న్యాటపోల ఆలయాన్ని ఇక్కడ చూడవచ్చు. దర్బార్ స్క్వేర్, రాయల్ ప్యాలస్, ఆర్ట్ గ్యాలరీ తదితర విశేషాలు కూడా ఉన్నాయి. ఇక అధిక సంఖ్యలో ఆలయాలతో కూడిన పఠాన్ ప్రాంతం కూడా సందర్శనీయ స్థలాల్లో ఒకటి. 1,700 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న లాంగ్ టాంగ్ నేషనల్ పార్క్ పర్యాటకులు చూడతగినది. ఎత్తయిన పర్వత ప్రాంతంలో మంచు, జలపాతాలు, వృక్షాలతో చూడచక్కగా ఉంటుంది. మొత్తానికి నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతిగా మిగులుతుంది.

**ప్రపంచంలో ఎత్తయిన (8వేల మీటర్లు దాటిన) పది పర్వత శిఖరాల్లో ఎనిమిది నేపాల్ భూభాగంలోనే ఉన్నాయి. దీంతో పర్వతారోహకులకు ప్రియమైన దేశంగా నేపాల్ మారిపోయింది. యావత్ దేశం పర్వత ప్రాంతం కావడంతో పర్యాటకులు భారీగానే నేపాల్ సందర్శనకు వెళుతుంటారు. పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయమే ఈ దేశానికి కీలకం. హిందూ, బౌద్ధ వారసత్వ విశేషాలతో భారత్, చైనా మధ్యలో ఉన్న ఈ చిన్న దేశాన్ని సందర్శించాలంటే...**









# పర్యాటకులకు సియాచిన్ గ్లేసియర్ స్వాగతం

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న యుద్ధ క్షేత్రం సియాచిన్ గ్లేసియర్. లడఖ్ లో సుందరమైన ప్రదేశమైన సియాచిన్ క్షేత్రంకు పర్యాటకులను అనుమతించనున్నారు.

సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి కుమార్ పోస్ట్ వరకు ఉన్న ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరువనున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. లడఖ్ పర్యాటక రంగం అభివృద్ధికి ఎక్కువ అవకాశముంది. లడఖ్ కు వివిధ ప్రాంతాలతో ఉన్న కనెక్టివిటీ వల్ల పెద్ద సంఖ్యలో పర్యాటకులు లడఖ్ కు వచ్చే అవకాశాలున్నాయని రాజ్ నాథ్ ట్వీట్ చేశారు. చైనా, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం సియాచిన్ గ్లేసియర్.

రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న ప్రాంతం కావడంతో ఇక్కడికి సాధారణ ప్రజలు వెళ్లే అనుమతి లేదు. ఇప్పటిరకు సైన్యానికి కావాల్సిన సామాగ్రిని చేరవేసేందుకు ఎంపిక చేయబడ్డ కొందరు కూలీలు, కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సాధారణ పౌరులు కూడా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

